Public Relations, Hyd. & P.

Rged No. 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Es 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 17 సంచిక 325 • హైదరాబాదు 24—10—1964 శనివారం • 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా పి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

100262

నాగా సమస్యపై కేంద్ర నాయకులతో విష్ణు సహాయ్ చర్చలు

షిల్లాంగ్, అక్టోబరు 23

అస్సాం, నాగాల్యాండ్ గవర్నరు శ్రీ విష్ణు సహాయ్ నేడిక్కడ నాగా సమస్యపై కేంద్రప్రభుత్వ నాయకులతో చర్చలు జరిపారు.

శాంతి బృందం ప్రతిపాదనపట్ల న్యూఢిల్లీ వైఖరి సానుకూలముగా ఉందని భావించబడుతున్నది. శాంతి చర్చలకు వీలు కల్పించడానికిగాను 1965 వ సంవత్సరం జనవరి 6 వ తేదీవరకు సంధికాలం పొడిగించబడింది. మూడవసారి ప్రాథమిక చర్చలు వచ్చే నెలలో జరుగుతాయి.

"చైనా అణ్వస్త్రపరీక్ష అత్యంత దురదృష్టకరం"

సైనిక ప్రయోజనాలకై అణ్వాయుధాలను ప్రయోగిస్తే మానవాళి మారణహోమమవుతుందని రాష్ట్రపతిహెచ్చరిక

చైనా రెండవ అణుబాంబుపరీక్ష

సింగపూర్, అక్టో 23

సింకియాంగ్‌లోని లోప్ నార్ సరస్సుప్రాంతంలో చైనా తన రెండవ అణు బాంబును త్వరలో ప్రయోగించగలదని ఆతర్యాత ప్రస్తుతానికి ఈ అణుపరీక్షలు అపివేయగలదని తెలుస్తున్నది.

స్త్రీలను వేధించే విద్యార్థులకు పాఠశాల బహిష్కరణ

హైదరాబాద్, అక్టో 23

నిజాంబాదు, లాలాగూడాలోని కైరత్నేబాలల హయ్యర్ సెకండరీ పాఠశాలలో 11 మంది తరగతి చదువుతున్న ఎ. శంకర్, వనరసింహులు ఇ. అలాహామ్ వ. ఎల్లయ్య అనే విద్యార్థులను, ఒక వివాహిత స్త్రీని వేధించి, ఆమెభర్తపై దౌర్జన్యం చేసినందుకు నిజాం ప్రాంతాలోని పాఠశాలలో కూడా 1964-65, 1965-66 రెండు సంవత్సరాల వరకు యీ ఇద్దరు విద్యార్థులకు ప్రవేశం అభించకుండా బహిష్కరించాలని కూడా ఉత్తర్వు చేశారు.

శాంతిస్థాపనకై ఐక్యరాజ్యసమితి పటిష్టీకరణకు సభ్యదేశాలు సహకరించాలని రాధాకృష్ణవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

చైనా ఇటీవల అణుబాంబును ప్రయోగించడం అత్యంత దురదృష్టకరమనీ; జాతీయ ప్రయోజనాలకు మాత్రమే అణ్వాయుధాలను వాడితే దేశాలన్నీ నిర్మూలిస్తాయనీ రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ హెచ్చరించారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవం (రేపు) పరిగణించి జరుపుకున్నది, "ఆకలినుండి విముక్తి" సందర్భంగా ఢిల్లీ ఆలిండియా రేడియోలో రాష్ట్రపతి మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

అణ్వస్త్రశక్తి దానంతటఅదిభయానకమైనదికాదు. సైనిక ప్రయోజనాలకు దానిని వాడితే, కొన్ని క్షణాల్లో కోటిమానవులను, శతాబ్దాల తరబడిగా తాము నృష్టించిన సంస్కృతి కళలను అది సర్వనాశనం చేస్తుంది" అని డా॥ రాధాకృష్ణన్ అన్నారు

అందువల్లనే అణ్వస్త్రాల సంపూర్ణ నిరాయుధీకరణకు మనమంతా కృషి చేయాలి" అని ఆయన చెప్పారు.

అణ్వాయుధాల వ్యాప్తిని నిషేధిస్తూ, భయార్తిత మానవాళికోసం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి బ్రిటన్, అమెరికాలు ప్రకటించిన ముసాయిదా ఒడంబడికను అణ్వస్త్ర రాజ్యాలన్నీ పరిశీలిస్తాయన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తపర్చారు.

ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశంపై ఇండియా వైఖరిని సమర్థిస్తూ ప్రస్తుతంకన్న యెక్కువగా విశ్వజనీనతను కలిగి ఉండడం ఐక్యరాజ్యసమితికి అవసరమని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

ఐక్యరాజ్య సమితిలో చైనా కు ప్రవేశంకల్పిస్తే, అణ్వాయుధాలను నిషేధించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలు చైనాపయిప్రభావంకలిగి ఉంటాయనీ, అందువల్లనే 1962లో చైనాతో మనకు ఇక్కట్లు యేర్పడిన తరువాత కూడా సమితిలో దానికి సభ్యత్వము కల్పించాలని ఇండియా వాదిస్తూనే ఉన్నదని రాష్ట్రపతి అన్నారు

ఐక్యరాజ్య సమితినుండి చైనావంటి పెద్దరాజ్యం మినహాయింపబడితే, సమితి తీర్మానాలు చైనాపై ఎలాంటి కట్టుదిట్టాలకలిగి ఉండవనీ, తత్ఫలితంగా ప్రయోగాత్మకమైన ప్రయోజనం ఉండదని రాష్ట్రపతి అన్నారు.

ఐక్యరాజ్యసమితిని పటిష్టంచేయాలని, శాంతి నిర్వహణకై ఆసంస్థకు తమ సంపూర్ణ సహాయాన్ని అందజేయాలని డాక్టరు రాధాకృష్ణ అన్ని దేశాలకు విజ్ఞప్తి చేశారు.

సమితివర్తమానం కింద శక్తిమంతమైన శాంతిస్థాపకదళాన్ని నిర్వహించడానికి సభ్యదేశాలన్నీ అమోదిస్తే, ఆసంస్థ చాలా అధికమవుతుందనీ, అంతర్జాతీయ వివాదాల వల్ల ఉత్పన్నమయ్యే క్లిష్టదశలో కావలిసిన సహాయాన్ని అది అందచేసేస్థితిలో ఉంటుందనీ రాధాకృష్ణన్ అన్నారు.

105గురు సభ్యులుగల బ్రిటిష్ మంత్రివర్గం

లండన్, అక్టో 23

హెరాల్డు విల్సన్ నాయకత్వంలో ఏర్పడిన బ్రిటిష్ క్రొత్త మంత్రివర్గంలో మంత్రులుపార్లమెంటరీ కార్యదర్శులు కల్పుకొని 105మందిసభ్యులున్నారు.

విల్సన్ మంత్రివర్గములో 101 మంత్రులున్నారు వీరిలో 27మంది క్యాబినెట్ హోదాగల మంత్రులు

నేడే సిరిమావో శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 23

సింహళంలోని భారతీయుల సమస్యపై రేపుకడ్డడ2సార్లు సంభాషణలు జరుగుతాయి. సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారు నాయకే తన ప్రతినిధివర్గ సభ్యులతో సంప్రదింపులు జరిపారు.

భారత విదేశాలూ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అధికార సభ్యులతో చర్చలు జరిపారు.

వైస్ ఛాన్సలర్ల, మరియు విద్యావేత్తల సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు సచివాలయ హాలులో ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

చైనా ఉద్దేశ్యాలు నమ్మ వీలులేనివి: శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

సంపూర్ణ నిరాయుధీకరణ మరియు అణ్వాయుధాల నిర్మూలనకు శీఘ్ర రాగ సమావేశానికి చైనా కాంచిన ప్రతిపాదనను ప్రధాన మంత్రి శ్రీ, లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రస్తావిస్తూ చైనా ఉద్దేశ్యాలు నమ్మడానికి వీలు లేనివని అన్నారు.

ఒక వంక అణ్వాయుధాలనుపూర్తిగా నిషేధించాలని చెపుతూనే, మరో వంక అణుబాంబును తానే ప్రేల్చినదని ఆయన అన్నారు.

చైనా మాటల్లోనూ, చేతల్లోనూ ఒక విధానమంటూలేదని ప్రపంచానికి తెలుసునని ప్రధాన మంత్రి అన్నారు.

లక్ష్మీరాయ్ ఉత్సవంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

చైనా అణుబాంబు ధూళి పశ్చిమము నుండితూర్పు దిశకు పయనం

బొంబాయి, అక్టో 23

ఇటీవల చైనా పరీక్షించిన అణుబాంబునుండి వెడలిన ధూళి పశ్చిమ దిశ నుండి తూర్పుదిశగా ప్రయాణించుతూ అమెరికా సంయుక్తరాష్ట్రముల తూర్పుతీరము చేరుకున్నది. అది ఇంకా బ్రిటన్‌దీవులమీదికి రాలేదని బొంబేలోని ట్రాంబే అణుశక్తిసంస్థ ప్రకటించినది.

అది భారతఖండపు ఉత్తరభాగముమీద్‌గా ప్రయాణించేయెడల ఇండియాపై అణుధూళి ప్రభావము కొద్ది మోతాదులోనే ఉండగలదని అది రెండుమూడురోజులలోనే మధ్యాహ్న రేఖ వారీగా ప్రయాణించుతున్నదని ట్రాంబేసంస్థ ఒక ప్రకటనచేసింది.

అక్టోబరు 22 ఉదయం బాంబేలో దిగిన రెండు విమానములనుండి సేకరించిన అణుధూళి నమూనాలను పరిశీలించినమీదట దానిసాంద్రత తెలియవచ్చినదని పై అణుసంస్థ ప్రకటించినది. ఒక విమానము న్యూయార్కునుండి లండన్‌మీదుగాను, రెండవది లండన్‌నుండి మాస్కోమీదుగానువచ్చి చేరినవి.

భారతదేశపు యురేనియం నిల్వలు

న్యూఢిల్లీ, అక్టో 23

అణుశక్తిని తయారుచేసే యురేనియం నిల్వలు ప్రపంచపు ఇతర దేశాలలో తక్కువగా ఉన్నా భారతదేశములో పరిస్థితి మెరుగుగా ఉన్నది.

బెంగాలు బిహారు సరిహద్దులో మొనాజైట్ నిల్వలు బిహారులో యురేనియం నిల్వలు కనుగొనబడినవి.

భారతదేశం తనకుగల యురేనియములో కొమ్మిదిమిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదు.

నదీజలాల వివాద పరిష్కారం

పరస్పర చర్చలద్వారా సాధించుకోవచ్చని మహారాష్ట్ర స్పీకరు

హైదరాబాద్, అక్టోబరు 23

కృష్ణా, గోదావరి నదీ జలాలను ఆయా రాష్ట్రాలు వీలయినంత యెక్కువ మేరకు వినియోగించుకోవాలని మహారాష్ట్ర స్పీకరు శ్రీ భార్గే నేడిక్కడ పేర్కొన్నారు వర్షపు నీటిలోట్టునూ వినియోగించుకోవడం ద్వారా యెక్కువ సేద్యానికి నీరు లభించి అధికోత్పత్తి సాధించబడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రశాసనసభ్యుల, కౌన్సిల్ స్పీకర్లు యిచ్చిన విందులో ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

ఉన్నతస్థాయిలో పరస్పర చర్చల వల్ల నదీజలాల వివాదాన్ని పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆయనకు స్వాగతం చెప్పారు. శ్రీ బి. వి. నుళ్ళారెడ్డి మాట్లాడారు.

పుట్టుకురుపు నిరోధక శక్తి

మాస్కో, అక్టో 23

జంతువులు పుట్టగానే వాటికి పుట్టకురుపు వైరస్‌తో టీకాలువేసి మళ్ళీ కొన్ని మాసాల తర్వాత అదే విధముయిన చికిత్సను జరిపినట్లు అయితే విషగ్రంథులు యేర్పడవని యిక్కడ కనుగొనబడినది. దీనివల్ల శరీరంలో పుట్టకురుపు నిరోధక శక్తి యేర్పడుతుంది.

మాస్కో వైద్య విద్యాసంస్థకు చెందిన గాలినా దీచ్‌మన్ యీ విషయాన్ని కనిపెట్టారు. కోతుల మూత్రపిండ కణాల్లోపుడే ఎస్. వి-40 వైరస్‌తో పరిశోధనలు కొనసాగింపబడ్డాయి. [illegible] ఎలుకలకు యీ [illegible] టీకాలను వేయగా మూటింట ఒక దాన్ని "సార్కోమా" యేర్పడింది.

మరికొన్ని పరిశోధనలు జరిపిన తర్వాత విషగ్రంథి యేర్పడటానికి ముందు మరొకసారి ఎస్.వి-40 వైరసుతో టీకాలు వేసినట్లయితే పుట్టకురుపు నుండి రక్షణ యేర్పడుతున్నట్లు తెలియ వచ్చింది.

సౌరమండల పరిశోధనలకై బెలూన్ల ప్రయోగం

భారత-అమెరికా శాస్త్రవేత్తలసన్నాహాలు

న్యూయార్కు, అక్టో 23

అంతర్జాతీయ ప్రశాంత సౌర పరిశోధనల సంవత్సర సందర్భంగా 1965 వసంతకాలంలో అనేక బెలూన్లను ప్రయోగించాలని భారత - అమెరికా శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారని, అమెరికన్ శాస్త్రపరిశీలనసంఘాధ్యక్షుడు ఆర్. మార్టిన్, ఎ. పోమెరాంట్జు ఇక్కడ వెల్లడించారు.

సౌరమండలం గత 200 సంవత్సరాలలో ఎన్నడూలేనంత తీవ్రముగా విజృంభించిన తరువాత అది ప్రశాంతముగాఉండే సమయంవచ్చినదని డా॥ పోమెరాంట్జు "ఫిజిక్సుటుడే" (నేటి భౌతికశాస్త్రం) అనే పత్రికలో వ్రాశారు.

ఈ అంతర్జాతీయ ప్రశాంత సౌర సంవత్సరంలో ప్రస్తుతంచేస్తున్నపరీక్షల్లనూ, ముస్మందు జరిగేవాటినీ ఆయన వివరిస్తూ, భూమధ్యరేఖమీద కాస్మిక్ కిరణాలు ఏమవుతున్నాయో 1965 లో పరిశీలిస్తామని చెప్పారాయన.

బొంబాయి సమీపంనుంచి పదివరకు బెలూనులను వదులుతారు. అవి ఆకాశములోకివెళ్ళి కాగా దక్షిణానున్న ప్రదేశంలో దిగుతాయి. బొంబాయిలోని కాకా ఇన్‌స్టిట్యూట్ సహకారముతో ఈ ప్రయోగాలు జరుపుతారు.

సోవియట్‌విధానంలో మార్పుఉండదని ఇండియాకు హామీ

న్యూఢిల్లీ అక్టోబరు, 23

క్రెమ్లిన్ నాయకత్వంలో వచ్చిన మార్పువల్ల లోగడ కాను అవలంబించిన విధానాలను డి వైదొలగుతుందని భావించరాదని సోవియట్ యూనియన్ ఇండియాకు తిరిగి హామీ ఇచ్చినట్లు భావించబడుతున్నది మాస్కోనుండి తిరిగి వచ్చిన సోవియట్ రాయబారి నేడు విదేశాంగ కార్యదర్శి శ్రీ యమ్; జి. దేశాయిని కల్సుకున్నారు.

కృశ్చేవ్ రాజీనామా కారణంగా క్రెమ్లిన్‌లో వచ్చినఇటీవలి మార్పులగురించి శ్రీ దెనిడ్బోవ్, శ్రీ దేశాయికి తెలియజేశారు. రష్యా- భారత దేశాలమధ్య మైత్రీసంబంధాలకు ఎట్టి విఘాతం కల్గకుండా కొనసాగుతాయని అన్నారు.

ఒలింపిక్ ఆటల పోటీలు:

హాకీ ఆటలో ఇండియాకు మళ్ళీ ప్రపంచాధిపత్యం

టోకియో, అక్టో 23

నేడు మధ్యాహ్న మిక్కడ జరిగిన ఒలంపిక్ హాకీ టోర్నమెంటు ఫయినలు పోటీలో భారతదేశము పాకిస్తానును 1 0 స్కోరుతో ఓడించి, స్వర్ణపతకాన్ని సాధించింది. 1928 నుండి 1960 వరకు అవిచ్ఛిన్నముగా హాకీ ఆటలో ప్రపంచాధిపత్యం వహించియున్న భారతదేశము, 19 0 లో రోమ్ నగరములో జరిగిన పదిహేడవ ఒంపిక్ ఆటల పోటీలలో పాకిస్తానుచే ఇదే స్కోరుతో ఓడింపబడి; కోల్పోయిన అగ్రస్థానాన్ని నేడు తిరిగి అధిష్ఠించింది.

విరామసమయానికి జరునిచి నాలక్ తర్వాత రైట్‌హాఫ్ మొహిందర్‌లాల్ కొట్టిన "పెనాల్టీషాట్" వలన సాధింపబడిన ఈ గోలు భారతదేశానికి విజయాన్ని చేకూర్చింది.

కొమజావా ఆటస్థలాన క్రిక్కిరిసిన 8,200 మంది ప్రేక్షకులు రెండు పక్షాలచే ప్రదర్శింపబడిన అతి ప్రతిభావంతమైన హాకీపోటీని ఉత్సుకత, ఉత్సాహంతోతిలకించారు ఇరుదేశాల మధ్యఉన్న తీవ్రమైన పోటీభావాల కారణంగా, భారతదేశము విజయము సాధించగానే, పదిహేను నిముషాల పాటు భారత క్రీడాకారులు, సానుభూతిపరులు అతి ఉద్ధృతముగా తమ ఆనందోత్సాహాలు వెలిబుచ్చారు. "హిందూస్తాన్ జిందాబాద్" నినాదాలమధ్య భారతబృందనాయకుడు కాప్టెన్ భలీందర్‌సింగు, భారత హాకీఫెడరేషను అధ్యక్షుడు శ్రీ అశ్వినీకుమార్ కురియు భారత హాకీ ఆటగాళ్ళను కుర్చీలలో ఆట స్థలము చుట్టూరా ఊరేగించారు.

అంతకు క్రితం కాన్వాస్ పతకానికై సెమిఫయినల్స్‌లో ఓడిపోయిన ఆస్ట్రేలియా - స్పెయిన్ జట్లమధ్య జరిగిన పోటీవలన ఆట స్థలములో ఏర్పడిన తోపాల్ని, ఆరుపైన రోలరు నుపయోగించిఎప్పటివలెనే "లిలియర్డ్సు" చేసి "రీతి చదునుగా,మృదువుగా చేయనైంది. ఇరుపక్షాలు ఆట ప్రారంభానికి ముందే "హిందుస్థాన్ జిందాబాద్", "అల్లాహో అక్బరు" నినాదాలుచేస్తూ ఆట స్థలములోకి దిగడముతో ఆట ఎంత ఉద్ధృతముగా, తీవ్రముగా జరుగగలదో తెలియవచ్చింది. ఆట అఖరు క్షణాల్లో ఆటస్థలి రణస్థలిగా మారే అవకాశాలు ఏర్పడినప్పటికీ, జట్టు నాయకులు, ఇరుదేశాల కీడారంగోద్యోగుల కృషిఫలితంగా దుస్సంఘటన లేమీ జరగలేదు.

మొదటినుండిపాకిస్తానుజట్టు భారత గోలును ఆక్రమించడము ప్రారంభించింది 4వ నిముషములో వారు సాధించిన తొలిగోల్ కార్నరును వారి జట్టు నాయకుడు, రైట్‌బాక్ మంజూర్ బంతికొట్టగా, భారత గోల్ కీపరు లక్ష్మణ్ దానిని సమర్థవంతంగా ఆపాడు. పదవ నిముషములో పాకిస్తాన్ సెంటరు హాఫ్ అన్వర్ అహ్మద్‌ను అంపైర్ మోటు ఆటపై మందలించాడు. మొదటి పదిహేడు నిముషాలు పాకిస్తాను జట్టు చక్కని సమన్వయముతో ఆడుతూ భారత జట్టువైపు ఆటస్థలాన్ని ఆక్రమించియున్నారు. పాకిస్తాన్ ఫార్వర్డులు మహమ్మద్ అష్లల్, జియా ఉద్దీన్ విజృంభించి ఆడారు. 12వ,14వ నిముషాలలో పాకిస్తాన్ ఒక లాంగ్ కార్నరు, ఒక పెనాల్టీకార్నరు సాధించింది. కాని భారత గోల్ కీపరు లక్ష్మణ్ అతినిపుణతతో బంతిని ఆపాడు.

ఈ సమయములోపాకిస్తాన్ సెంటరు హాఫ్ అన్వర్ అహ్మదు భారతసెంటరు ఫార్వర్డుహర్బిందర్ సింగుకుడిమోకాలుపై గట్టిగా కొట్టాడు. ప్రతీకారంగా హర్బిందర్ సింగు తన బ్యాటును మోటుగా వివరగా మహమ్మద్ అసద్‌కు తెబ్బతగిలి ది. హర్బిందరుసింగు ఐదు నిమిషాలపాటు ఆటనుండి పంపివేయబడ్డాడు.

ఇప్పుడు భారతజట్టు విజృంభించి అవతలి వైపు ఆటస్థలాన్ని ఆక్రమించడము మొదలెట్టింది. కాని ఆస్ట్రేలియాతో జరిగిన పోటీలో కనబరిచిన సున్నితమైన నిపుణత కనిపించలేదు. పాకిస్తాను క్రీడాకారులు కూడా తమ ఉద్ధృతాన్ని కోల్పోవారంభించారు. విరామానికి నాలుగు నిముషాలు ముందు ప్రతిపాల్‌సింగు, మహమ్మద్ ఆఫ్‌జల్‌లు కోపంతో ఒకరినొకరు దూషించడం జరిగింది, మిగిలిన ఆట గాళ్ళందరూ బ్యాటులు తిప్పుతూ గుమిగూడారు. అంపైరులు, జ్యూరీ మెంబర్లు కలగచేసుకొని, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

విరామసమయానికి ఆటలో సామర్థ్యముకాక అవకాశమే విజయాన్ని నిర్ణయించగలదని తేలిపోయింది.రెండు పక్షాలు అంత సమానస్థాయి ప్రతిభ కనబరిచాయి. ఆటనునృజనాత్మకంగా కాక అవతలివారు ఆట పడగొట్టే ధోరణిలోనే సాగింది. ఐదునిమిషాల తర్వాత భారతజట్టు కీవ్వబడిన పెనాల్టీ కార్నరును ప్రతిపాల్ సింగు కొట్టగా మునీర్ అహమ్మదు కాలితో బంతిని ఆపాడు. దానిపై ఇవ్వబడిన పెనాల్టీ షాట్‌ను, వాటిలో ఆరితేరిన భారత ఆటగాడు మొహిందరులాల్ నిబ్బరముగా కొట్టి గోలు సాధించాడు. పాకిస్తానుజట్టు కాస్త విజృంభించినది. అష్లల్ గట్టిగాకొట్టిన బంతిని లక్ష్మణ్ చక్కగా ఆపివేశాడు. ఆట ఆఖరి క్షణాల్లో పాకిస్తాన్ సాధించిన పెనాల్టీ కార్నరును లతీఫ్ కొట్టగా లక్ష్మణ్ మళ్ళీ బంతిని ఆపాడు. తిరిగి ఖాలిదు అహ్మదు కొట్టినబంతికూడా లక్ష్మణ్‌ను దాటి గోలులో ప్రవేశించలేకపోయింది.

ఆట అంతమవగానే ప్రేక్షకులు ఆటస్థలము ప్రవేశించి భారత క్రీడాకారు చివరిపేజీ చూడుడు

"భారతదేశంలో డైమండ్ జూబ్లీ జరుపుకొన్న ఏకైక సర్కస్"

జీ. ఎ. సర్కస్

స్థాపితం: 1901. ఆఫ్ బొంబై.



భారతదేశంలోని సర్కస్‌లలోకెల్లా గొప్పదని, అద్భుతమైనదని ప్రశంసించబడిన ఉత్తమ సర్కస్

1964 అక్టోబర్ 30 వ తేదీ సా॥ 7 గంటలకు

గోషామహల్ స్టేడియం

హైద్రాబాద్

లో ప్రదర్శన ప్రారంభమగును

24 వ రజతోత్సవ వారం!
విజయ్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:
అగ్గి పిడుగు
నిర్మాత, దర్శకుడు:
బి. విఠలాచార్య.
తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, నాగయ్య, ముక్కామల, రాజశ్రీ.
అమర్-చిల్కలగూడ
ఆటలు: 2-30 6-00, 9-30
4వ వారం
హన్‌మాన్-రాయ్‌చూర్
2వ వారం!
దిల్‌ఖుష్ బోధన్ — భాస్కర్ నల్లగొండ
—పూర్ణా రిలీజ్.

12వ సంయుక్త వారం


ప్రభాత్ — సెలెక్టు
హైదరాబాద్ — లాలాగూడ
ఆటలు: 2-15, 6-00, 9-30

నేటి రాత్రి
యం. కె. యన్. ప్రొడక్షన్స్ వారి
కలియుగ భీముడు
(కొత్త పింటు)
నిర్మాత, దర్శకుడు:
మహ్మద్ హుసేన్
సంగీతం:
పామర్తి.
విజయలక్ష్మి-అమీర్‌పేట్
ఆటలు: 9-15, 6-30, 9-30.
పూర్ణా విడుదల.

నేడే చూడండి
దాగుడుమూతలు
బసంత్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-30

4వ సంయుక్త వారం
దేవర్ ఫిల్మ్స్:
ఇంటి దొంగ
తా॥ సావిత్రి, ఎమ్. వి. రాజమ్మ, ఎమ్. జి. ఆర్., ఎం. ఆర్. రాధ, ఎమ్. ఎస్. నంబియార్.
కమల్ అలంకార్
హైదరాబాద్ — సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
వి. ఎస్. అండ్ కం. రిలీజ్

నేటి రాత్రి
విజయ ప్రొడక్షన్స్ వారి:
పాతాళ భైరవి
(కొత్త ప్రింటు) (తెలుగు)
తా: యన్. టి. రామారావు, మాలతి, యన్. వి. రంగారావు, రేలంగి
దర్శకత్వం: కె. వి. రెడ్డి.
అంజలి-సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30
—విజయ రిలీజ్.

చాంద్రమాన క్రోధి సం॥ ఆశ్వయుజ మాసము చవితి రా 11-28 రోహిణి రా 7-4 ఉ వ 11-44 మొ; 1-12 వరకు పునః రా వ 12-14 మొ; 1-42 వరకు (శాలివాహన శకము: 2-8-1886) 24-10-1964 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 అక్టోబర్ 1964
శనివారము

ఐక్యరాజ్య సమితి దినోత్సవము

—×—

నేడు ప్రపంచమంతటా ఐక్యరాజ్య సమితి దినోత్సవము అతి ఉత్సాహముతో జరుపబడగలదు. అక్టోబరు యిరువదినాలుగవ తేదీన ఐక్యరాజ్య సమితి దినోత్సవము ప్రతిసంవత్సరము మన దేశములో యెంతో సంరంభముతో జరుపబడుతున్నది. ఈసంవత్సరము గూడ గడచిన సంవత్సరాల యందువలెనే యీ రోజున ఐక్యరాజ్య సమితి దినోత్సవము మన దేశములోని అన్ని భాగాలయందు సముచితమైన పద్ధతిలో జరుగగలదని చెప్పవచ్చును. గడచిన పదిహేడు సంవత్సరాల కాలములో మన మహానాయకుడు స్వర్గీయ జవహర్‌లాల్ ఐక్యరాజ్య సమితికి అత్యంత ప్రాధాన్యమును కలిగించినారు. ఇరువాగుల మధ్య నలిగిపోతున్న ప్రపంచములో శాంతి సంరక్షణకు ఐక్యరాజ్య సమితి ఒక్కటియే శరణ్యమని, సరియైన అంతర్జాతీయ సంస్థయని శ్రీ జవహర్‌లాల్ దృఢముగా విశ్వసించియుండిరి. అందుచేతనే ఐక్యరాజ్య సమితిని పటిష్ఠము, దృఢతరమూ చేయడానికి, ఐక్యరాజ్య సమితిని విచ్ఛిన్నము కాకుండా కాపాడడానికి శ్రీ నెహ్రూ అనన్యమైన కృషి చేసినారు; యిది సకల ప్రపంచము హర్షించిన విషయము. శ్రీ జవహర్‌లాల్ ప్రద్ధపహించక పోయినచో, ఆ మహానాయకుడు ఆసక్తిని గనబరచక పోయినచో ఐక్యరాజ్య సమితి పటిష్ఠతకు యిదివరకు యెన్నియో విఘాతములు కలిగియుండెడివి.

తిరిగి యీనాడు ఐక్యరాజ్య సమితి తన అస్తిత్వానికి భంగకరములైన కొన్ని సమస్యలను యెదుర్కొంటున్నది. ఈ సమస్యలు సమంజసముగా పరిష్కారమయి ఐక్యరాజ్య సమితికి అన్ని సభ్య దేశాలనుండి సంపూర్ణమైన సహకారము లభించవలసియుండును; లేకపోయినచో ఐక్యరాజ్య సమితి ఉనికి నిరర్థకమైపోగలదు. ప్రపంచ శాంతి కొరకు, విభిన్న వ్యవస్థలమధ్య శాంతియుత సహజీవనము కొరకు, దురాక్రమణతత్వాన్ని, యుద్ధోన్మాదాన్ని నిర్మూలించుట నిమిత్తము, వెనుకబడిన దేశాలు శాంతి స్వాతంత్ర్యాలతో అభ్యుదయ మార్గములో పయనించుట కొరకు యీరోజు ఐక్యరాజ్య సమితి యెన్నడులేనంత గురుతరమైన పాత్రను నిర్వహించవలసియున్నది. మొన్న ఢిల్లీలో ఒక సమావేశములో మాట్లాడుచు ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి స్పష్టము చేసినట్లు యీరోజు ప్రపంచము అత్యంత క్లిష్టమైన పరిస్థితులను యెదుర్కొనుచున్నది. ప్రపంచ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమైన పరిణామము. అందువలన దురహంకార పూరితమైన యుద్ధోన్మాద శక్తుల బారినుండి ప్రపంచమును కాపాడడానికి ఐక్యరాజ్య సమితికి అన్ని శాంతి కాముక దేశాలు సంపూర్ణమైన సహకారమును యీయవలసి యుండును. ఈసంవత్సరముతో ఐక్యరాజ్య సమితికి పంధొమ్మిది సంవత్సరాలు నిండినవి; వచ్చే సంవత్సరము ఐక్యరాజ్య సమితికి యిరువది సంవత్సరాలు నిండగలవు. ఇంతకుముందు శ్రీ జవహర్‌లాల్ చేసిన ప్రతిపాదన ప్రకారము వచ్చే సంవత్సరము ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యమున అంతర్జాతీయ సహకార సంవత్సరము నిర్వహింపబడగలదు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతిని సుస్థిరము చేయగలదని ఆశించుచున్నాము.

—....

సింహళ ప్రధాన మంత్రిణి పర్యటన

సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే మొన్న భారత రాజధానికి విచ్చేసినది. శ్రీమతి బండారు నాయకేకు ఢిల్లీలో భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రభృతులచే సముచితమైన స్వాగత మీయబడినది. సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో భారతదేశములో వారము రోజుల పాటు ఉండగలదు. ఈ వారము రోజులలోను సింహళ ప్రధానమంత్రిణి భారత ప్రధానమంత్రి తదితరులతో అనేక సమస్యలమీద ముఖ్యమైన సంప్రదింపులు జరుపగలదని భావించబడుచున్నది. ఇటీవలరష్యాలో జరిగిన మార్పులు, కమ్యూనిస్టుచైనా అణ్వస్త్ర పరీక్ష, భారత సరిహద్దుల మీద కమ్యూనిస్టుచైనా దురాక్రమణ, మిస్టర్ విల్సన్ ప్రభుత్వము మొదలయిన అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలు యిరు దేశాల ప్రధానమంత్రుల మధ్య ప్రస్తావనకు రాగలవు. అన్నిటికన్న ముఖ్యమైనది మన రెండుదేశాల మధ్య అపరిష్కృతముగా మిగిలియున్న సమస్య; సింహళములో పౌరపత్వము లేని భారతీయుల సమస్య. ఈ సమస్యను గూర్చి అత్యున్నత స్థాయిలో శ్రీ శాస్త్రి శ్రీమతి సిరిమావోల మధ్య సంభాషణలు, సంప్రదింపులు జరుగగలవనిచెప్పవచ్చును. సింహళము, భారత దేశము భౌగోళికముగా, చారిత్రికముగా, సాంస్కృతికముగా అవినాభావ సంబంధాలు కలిగిన దేశాలు. అందువలన మన రెండు దేశాల మధ్య యేర్పడియున్నసమస్య రావణ కాష్ఠము వలె యింకను మిగిలియుండడము విచారకరము. ఇప్పుడు జరుగుతున్న సంప్రదింపుల ఫలితముగా యీ సమస్యకు ఒక పరిష్కార మార్గము దొరుకగలదని విశ్వసించుచున్నాము.

.....

చైనా అణుబాంబు ప్రయోగంపై నేపాలీ పత్రికల విమర్శలు

ఖాట్మాండు, అక్టో 23

ఆఫ్రికా, ఆసియా ఖండాలలోని శాంతికాముక దేశాల విజ్ఞప్తులను గూడా లెక్కచేయకుండా చైనా అణ్వాయుధ రాజ్యంగా తయారవడానికిదేస్తున్నవయత్నాన్ని నేపాల్ పత్రికలు,ప్రజలు తీవ్రంగా విమర్శించారు.

చైనా అణుబాంబు ప్రయోగాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరముగా ఉన్నాయని, చైనా చెప్పే మాటలకు, చేతలకు వ్యత్యాసము కలదని నిజాయితీ లేని రాజ్యమని నేపాలీ పత్రికలు విమర్శించాయి.

పోస్ట్‌గ్రాజుయేట్ కేంద్రాలు, సాయం కళాశాలలు

నాల్గవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఏర్పరచబడే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్ 23

సైన్సు, హ్యూమనిటీస్‌లలో యెక్కువ సంఖ్యలో పోస్టు గ్రాజుయేట్ల అవసరం ఉన్నందున యూనివర్సిటీ క్యాంపస్‌లలో గాక ఇతరచోట్ల రెండు లేక మూడు పోస్టు గ్రాజుయేట్ సెంటర్ల ఏర్పరచడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు.

ముఖ్యమంత్రి రాష్ట్రంలోనిమూడు విశ్వవిద్యాలయాలు మరియు విద్యా వేత్తల సమావేశాన్ని పురస్కరించుకొని పైసమాచారాన్ని తెలిపారు. నాల్గవ ప్రణాళికలో ఈ పోస్టు గ్రాజుయేట్ కేంద్రాల స్థాపనకు అవకాశంకల్పించబడుతుందన్నారు. విశ్వవిద్యాలయాల చట్టాలు గూడా తగు విధంగా సవరింపబడుతాయన్నారు.

విద్యావిభాగం నాణ్యతను విద్యకు సంబంధించిన ఇతర ప్రధానాంశాలను చర్చించడానికి ఈసమావేశం ఏర్పరచబడింది.

ముఖ్యంగా పట్టణాలు నగరాలలో కళాశాలలందు సైన్సుకోర్సులుఎక్కువగా తెరవాలన్న డిమాండు పెరుగుతున్నది. అధిక వ్యయంతో కొత్త కళాశాలల ఏర్పరచే బదులు కొన్ని కళాశాలల్లో పిట్టు పద్ధతిని ప్రవేశపెట్టి అట్టి పిట్టులకై అదనపు స్టాఫ్‌ను ఇచ్చి సరిపోతుందన్నారు ముఖ్యమంత్రి.

మన రాష్ట్రంలో కొన్ని కేంద్రాలందు సాయం కళాశాలలు పనిచేస్తున్నాయి. ఇట్టి కళాశాలలు ఎక్కువ ప్రాచుర్యం వహిస్తున్నాయి. మరికొన్ని కేంద్రాలలో గూడా సాయం కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

మూడు విశ్వవిద్యాలయాలు మరియు సెకండరీ ఎజుకేషన్ బోర్డు జరిపే పరీక్షలలో భేదం కలదని ముఖ్యముగా మెడికల్ ఇంజనీరింగ్ లాంటి వృత్తి కళాశాలలకై విద్యార్థులు సెలక్టు చేసే విధానంపై కొంత విమర్శ కాన్పిస్తున్నది. ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించి వృత్తి కళాశాలలో ప్రవేశానికై ఒకే పద్ధతి ప్రవేశ పరీక్షను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి అభిప్రాయ పడినారు.

కళాశాలస్థాయిలో బోధనా భాష సమస్యను గూర్చి గూడా ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రస్తావించారు. మెట్రిక్యులేషన్ పి. యు. సి. మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులకు సంబంధించినంతవరకు రాష్ట్రములోని మూడు విశ్వవిద్యాలయాలకు వేరు వేరు సిలబస్‌లు నిబంధనలు ఉండాల్సిన అవసరం లేదన్నారు.

ముమ్ముందు సాంకేతిక విద్యా బోధన సౌకర్యాల విస్తరింపవలసిన అవసరం కలదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ టెలికమ్యూనికేషన్స్ మైనింగ్ విభాగాలే కాక వైమానిక, నౌకా ఇంజనీరింగ్ విభాగాలను ఈ అన్ని విభాగాలలో పరిశోధనలను ఏర్పాటు చేయవలసిన అవసరం కలుగవచ్చునన్నారు.

సాంకేతిక విద్యా విస్తరణను తీవ్రగతిన జరుపాల్సి ఉన్నదని ప్రస్తుతం ఉద్యోగంలోఉన్న సాంకేతిక వ్యక్తులు తమ యోగ్యతలను పెంపొందించుకొనడానికి గూడా సౌకర్యాలను కల్పించాలని ఇట్టివారికై సాయంకోర్సుల ఏర్పాటుచేయాలని పెక్కు అభివృద్ధి పొందిన పాశ్చాత్య దేశాలలో పార్టు టైమ్ కోర్సులు ఉన్నాయని ఇట్టి కోర్సుల ఏర్పరచడం వలన మన పారిశ్రామికీకరణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేసినటులౌ గాగలదని ముఖ్యమంత్రి అన్నారు. సెకండరీ విద్యా స్థాయిని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని పాఠశాలల సైన్సు సామాగ్రి, లైబ్రరీలు, ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు బోధించేఅధ్యాపక వర్గం పెంచబడుతుందని ముఖ్యమంత్రి సూచించారు.

.....

మబ్బులను తాకే రోడ్ పర్వత శ్రేణులపై రోడ్ నిర్మాణం

మాస్కో, అక్టోబరు 28

అఫ్ఘాన్ చైనా సరిహద్దుల దగ్గిర ఎవరూ వెళ్ళేవీలు లేని పామీరు పర్వత ప్రదేశములో అన్ని రుతువులలో ఉపయోగపడే రోడ్డు ఒక దానిని రష్యా నిర్మించినట్టు "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది.

సుమారు 15వేల అడుగుల ఎత్తున మేఘాలు కాకుతూ నిర్మించబడిన ఈ రోడ్డుపై ప్రతి 30 మైళ్ళ కొక సర్వీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేశారు.

45వ మైళ్ళ పొడుగుగల ఈరోడ్డు ఓష్లిన్ ఖర్గిజ్ నుండి ఖోరోగ్ అనే రష్యన్ పట్టణముకు మార్గాన్ని సుగమము చేసినది.

భారతదేశపు చేతి వస్తువులకు జర్మనీలో గిరాకి

మద్రాస్, అక్టో 23

పశ్చిమజర్మనీలో 16 రోజులపాటు ఆఫ్రికా-ఆసియాదేశాల వస్తువిక్రయ, సమాచార ప్రదర్శనలో మొదటి ఎనిమిది రోజులలో, దాదాపు రెండు లక్షల మంది ప్రేక్షకులు ఎనిమిది ఆసియాదేశ వస్తుదుకాణాలను, ఆరు ఆఫ్రికాదేశ వస్తుదుకాణాలను తిలకించారు. మనోహరమైన రంగుల సమ్మేళనంతో సృజనాత్మకమైన భారతీయ సమూనాలు అచ్చటి కళా విమర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించి, వారిని ఆకర్షించాయి. గత సంవత్సరము దాదాపు ఇదే సమయంలో "పార్టు నర్స్ ఫర్ ప్రోగ్రెస్-ఆసియా" వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనకు వచ్చిన ప్రేక్షకులకంటె, ఈసారివచ్చిన ప్రేక్షకులు సూటికి 50 వంతులెక్కువ.

చేనేత వస్త్రాలు

భారతీయ దుకాణాల అధికారులు చెప్పినట్లు, భారతదేశంలో చేనేతతో తయారు జేసిన పట్టువస్త్రాలకు, సంప్రదాయానుగుణముగానూ ఆధునికమైన సాంకేతిక పరిశోధనాలయాల్లో, ప్రతిభావంతులయిన కళాకారులచే ఉత్పత్తిచేయబడిన తివాచీలకు, కాశ్మీరు తివాచీలకు, రోజ్‌వుడ్‌లో తయారైన వివిధ వస్తువులకు జర్మనీలో గిరాకీ హెచ్చుగాఉంది. భారతదేశములోని కుటీర పరిశ్రమలలో తయారయిన కేలికవస్తువులకు. జర్మనీలో మంచి గిరాకీ వుంది ఈ వ్యాపారం చాలా లాభదాయకం కూడా. మనోహరమైన రంగులలోను, ఆధునిక సమూనాలలోనూ భారతదేశంలో తయారయిన చేనేత సిల్కు "సైల"కు జర్మనీలో మంచి వ్యాపారముఉంది. జర్మనీ ప్రజల అభిరుచులకు అనుగుణముగా, కొత్త సమూనాలను తయారు చేయడంలో విపులమైన పరిశోధనలు సాగించి ప్రత్యేకముగా "సైల" ఉత్పత్తి చేయబడుతున్నవని దుకాణాధికారులు చెప్పారు. జర్మనీ ప్రజల అభిరుచులను సమగ్రంగా తెలుసుకొనడానికి ఈ ప్రదర్శనము ఎంతగానో ఉపయోగపడినదని కూడా వారన్నారు.

.....

అయూబ్ తన పలుకుబడిని కోల్పోతున్నాడు

ఫాతిమాజిన్నా ప్రకటన

ఢాకా, అక్టో 23

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు పాకిస్తాన్‌లో పరిస్థితులు ఎదురుతిరుగుతున్నాయని ప్రజలు అతనికి వ్యతిరేకముగా ఓట్లుచేయగలరని తూర్పుపాకిస్తాన్‌లో 8 రోజుల పర్యటనను పూర్తి చేసుకున్న మిస్ ఫాతిమాజిన్నా నిన్న ఇచ్చట పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

అయూబ్ పరిపాలన కేవలం నిరంకుశమైనదని ఈతని ప్రభుత్వాన్ని మరేదానితో పోల్చడానికి వీలు లేదని ఫాతిమాజిన్నా అన్నారు. అధికార పక్షంవారు ధనాన్ని క్రమ్మరించి ఓటర్ల ప్రభావితం చేయగలరా? అన్న ప్రశ్నకు ఏది జరిగినా సంభవమేనని ఈమె అన్నారు.

ఈ ఎనిమిది రోజుల పర్యటనలో ఫాతిమాజిన్నా పెక్కు సమావేశాలలో ప్రసంగించింది.

—....

హోంగార్డ్సు ప్రత్యేక పరేడ్

హైదరాబాద్, అక్టో 23

1964సెప్టెంబరు 15వ తేదీనుంచి 1964సెప్టెంబరు 21వ తేదీ వరకు జంటనగరాలలోజరిగిన వాటర్‌వర్క్సువారి సమ్మె సందర్భంలో అమలు జరిగిన అత్యవసర నీటిసరఫరా పథకములో పనిచేసిన హోంగార్డ్సు సభ్యులందరికి 1964అక్టోబరు 24వ తేదీన ఉ 6.30 గంటలకు పేట్లాబుర్జు సిటీ పోలీసు పెరేడ్ మైదానంలో కమాండెంటు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుంది. అసందర్భంగా శిక్షణ పొందిన హోంగార్డ్సు సభ్యులందరి ప్రత్యేక పరేడ్ కూడా జరుగుతుంది.

హోంగార్డ్సుసంస్థ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సెంట్‌జాన్ అంబులెన్సు సంఘం ఇండియా సర్టిఫికెట్లను కూడా పంపిణీ చేస్తారు.

.....

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, అక్టో 23

కరీంనగర్ జిల్లా, సిర్సిల్లా తాలూకా వర్సింగాపూరు గ్రామంలో రెండు పారిశ్రామిక సర్వీసులకు, 88 వ్యవసాయ సర్వీసులకు, 18ఇండ్లకు, 9వీధి దీపాలకు సుమారు రూ. 79,200ల వ్యయముతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చిఫ్ ఇంజనీరు అమోదించారు.

తొలిదశలోనే మేలిరకం అణుబాంబులనుచైనా తయారు చేసిందట

యునైటెడ్‌స్టేట్సు ఊహించిన దానికన్నా త్వరలో చైనా బలీయమైన అణుశక్తి రాజ్యం కాగల ప్రమాదం

వాషింగ్‌టన్, అక్టోబరు 28

చైనా గత వారం ప్రేల్చిన అణుబాంబువల్ల పడిన మృత్యుధూళి విశ్లేషణవల్ల యునైటెడ్ స్టేట్సు అణుశక్తి నిపుణులు కొన్ని ఆశ్చర్యకరమైన విషయాల తెలుసుకున్నారు.

ఈబాంబు తయారీలో చైనా ప్లూటోనియమ్‌ను వాడినదని అంతా భావించారు. కాని చైనా యురేనియమ్ 235ను వాడింది. హిరోషిమాలో యునైటెడ్ స్టేట్సు ప్రేల్చిన అణుబాంబు విధానముకన్నా చైనా ఈ బాంబును ప్రేల్చిన విధానం చాలా అభివృద్ధికరమయినది.

సహజమయిన యురేనియం నుండి యురేనియమ్ 235 ను వేరుచేయడానికి చైనా మేలిరకంకర్మాగారాన్ని ఏర్పరచుకొని ఉండవచ్చును. ఫ్రాన్సుగూడా అణుబాంబుల తయారీలో ఇంకా ఇట్టి విధానాన్ని కనిపెట్టడంలో కృతకృత్యం కాలేదట అణుశక్తి రియాక్టర్లుతయారుచేసే ప్లూటోనియంకన్న క్లిష్టమయిన యురేనియం 235 తయారీని చైనీయులు గమనించగలిగారు.

ఈ అణుబాంబు ప్రేలుడు వలన చైనా తాము ఊహించిన దానికన్న అణుబాంబు తయారీలో చాలా పురోగామి స్థితిలో ఉన్నదని యు.ఎస్. సైంటిస్టులు గమనింపగలిగారు. యునైటెడ్ స్టేట్సు ఊహించిన దానికన్నా చైనా త్వరలో బలమయిన అణ్వాయుధ రాజ్యంగా తయారుకాగలదు. ప్లుటోనియంకన్నా యురేనియం 235 ను తయారుచేయడం చాలాక్లిష్టమైనది వ్యయ ప్రయాసలతో కూడుకున్నది, చైనీయులు ఈ విధానాన్ని కనుగొనగలిగినా ఉండాలి లేదా రష్యన్‌లు 1960 కన్నా ముందుగా వీరికి దీనిని గురించి తెలిపి ఉండాలి.

తొలి అణుపరీక్షలో యునైటెడ్ స్టేట్సు, బ్రిటన్, సోవియటు యూనియన్, ఫ్రాన్స్, ప్లుటోనియం నే వాడాయి. చైనా వీనికన్నామించి తొలిస్థాయిలోనే యురేనియం 235 ను వాడగల స్థితికి వచ్చింది.

యునైటెడ్ స్టేట్సులో యురేనియమ్ 235 ను తయారు చేయగల మూడు కర్మాగారాలు ఉన్నాయి. ఒక్కొక్క దాని నిర్మాణానికై బిలియన్ డాలర్లయినవి. ఫ్రాన్సు ఇట్టి ఫ్యాక్టరీ నిర్మాణానికై గత ఆరేండ్ల నుండి ప్రయత్నం చేస్తున్నది. ఇంకా రోనేలోయలోని పిరేలాలే వద్ద దీని నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పటివరకు దీనిపై బిలియన్ డాలర్లు ఖర్చయినవి. చైనా యురేనియం 235 తయారీకి చాలా సులువయిన విధానాన్ని కనుగొని ఉండవచ్చని యు.ఎస్. శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు యునైటెడ్ స్టేట్సుకు యురేనియం 235 తో తొలి అణుబాంబును తయారు చేయడానికి రెండు బిలియన్ డాలర్ల వ్యయ మయిందట. ఇప్పుడు యురేనియం 235 తో ఒక్కొక్క బాంబు తయారీకి 50 మిలియన్ డాలర్లవుతుందట. యురేనియం 235 తయారీకి సులుసూత్రి పద్ధతి కనిపెట్టబడి పశ్చిమ జర్మనీ, నెదర్లాండ్స్, బ్రిటన్, జపాన్ మరియు యునైటెడ్ స్టేట్సులోని కొన్నిసంస్థలు దీనిని ఉత్పత్తి చేస్తున్నవి.

ఇప్పుడు అణుబాంబుల తయారీ సులభము కొద్దివ్యయంతోకూడుకున్నదయినందున ఈ బాంబుల తయారీని చాలాదేశాలు చేపట్టవచ్చునని యునైటెడ్ స్టేట్సు ఆందోళన చెందుతున్నది. యురేనియం 235 తయారీకి 20 మంది ఫీసిస్టులు 300 ఇంజనీర్లతో కర్మాగారాన్ని నడుపవచ్చునట.

.....—

జాతీయ సమైక్యతా దినోత్సవం మహబూబ్ నగర్‌లో

మహబూబ్‌నగర్, అక్టోబరు 28

జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భముగా ఈనెల 20వ స్థానికమునిసిపల్ మైదానములో పల్లెర్ల వాస్తంతరావు అధిపత్యమున బహిరంగసభ జరుపబడినది. మునిసిపల్ అధ్యక్షుడు సతూరి రంగయ్య సభను ప్రారంభించారు. డి. సి. సి. ఉపాధ్యక్షులు కె. శిద్దిలింగప్ప ప్రసంగించారు. జి. రామారావు, శ్రీ రామచంద్రారెడ్డి, యం. రాంరెడ్డి తదితరులు ప్రసంగించారు. జాతీయ సమగ్రతను కాపాడేందుకు, స్వాతంత్ర్య పరిరక్షణకు ఎంతటిత్యాగమైనా చేయుటకు శపథ స్వీకారం జరిగింది.

భవన నిర్వహణ కార్మికుల సంఘం

హైదరాబాద్, అక్టో 28

ప్రభుత్వ భవనాల నిర్వాహక సిబ్బంది మొన్న శ్రీ నర్సిములు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ యం. గోవిందాచారి అధ్యక్షుడు; కె. నర్సింలు ఉపాధ్యక్షులు; శ్రీ అజంఅలి ప్రధాన కార్యదర్శి; యం. ఏ. అలం కోశాధికారిగా యెన్నికైనారు.

శ్రీయుతులు చంద్రయ్య, జోసెఫ్ అలీమహమ్మద్‌ఖాన్; సర్దార్ ఖాన్, కె. కాశయ్య, రామకృష్ణయ్య పక్షులుగా ఎన్నికైనారు.

.....

వ్యవసాయపరిశోధన పరిషత్తులో సమైక్యతా దినోత్సవం

న్యూఢిల్లీ, అక్టో 28

వ్యవసాయ పరిశోధనా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎ. డి. పండిట్ అధ్యక్షతన జాతీయ సమైక్యతా దినోత్సవం జరిగింది.

శ్రీ ఎ. డి. పండిట్ "ఈ నాడు మనం జాతి, మత, ప్రాంతీయ విభేదాలను మరచిపోయి దేశప్రజల దారిద్ర్య, నైతిక, సామాజికాభివృద్ధికి కృషి చేయడానికి కంకణధారులమౌదాము. దేశ సమైక్యతకు దృఢ సంకల్పముతో నిశ్చితామముగా కృషి చేద్దాము," అనిచెప్పి, తరువాత అందరిచేతా "దేశ సమైక్యతా ప్రతిజ్ఞ"ను స్వీకరణ చేయించారు.

ఈఉత్సవానికి పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. భట్నాగర్, ఎగ్జిక్యూటివ్ కమిటీసభ్యులు శ్రీ ఎస్. ఎమ్ పిళ్ళాయి, పశుపాలనశాఖ కమిటీసభ్యులు శ్రీ పి. భట్టాచార్య, తదితరులు ఉన్నతాధికారులు, ఐ. సి. ఎ. ఆర్. ఉద్యోగులు హాజరయ్యారు.

లేఖావళి

బస్సుల అసౌకర్యం

ఆర్యా!

వారుకట్‌పల్లి ఆర్. టి. సి. బస్సుడిపోకుగల దాదాపు 50 బస్సులు అచ్చటి నుండి భువనగిరి, రామన్నపేట యాదగిరి గుట్ట, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, నాగార్జునసాగర్‌కు తిరుగుతున్నాయి. తక్కిన బస్సులు మరమ్మతుల నిమిత్తం షెడ్డులో ఉండిపోతున్నందున తిరిగే బస్సుల సంఖ్య తక్కువ అయినందున ఈ ప్రాంతాల బస్సు ప్రయాణికులు ఎనలేని యిబ్బందులు పడుతున్నారు. చివరకు వచ్చుచున్న కొద్దిబస్సులుకూడ సరైన కండిషన్‌లో లేక మార్గము మధ్యలో ఆగిపోతున్నాయి. డిపోలో బస్సులను మరమ్మతుచేసి రోడ్డుమీదకు పంపడానికి విపరీతమయిన జాప్యము జరుగుతున్నది. సమర్థులైన మెకానిక్స్, కావలసిన స్పేర్ పార్టులు సప్లయి లేకపోవడంవలన మరమ్మతులు సరిగా, త్వరగా జరగడంలేదనితెలియుచున్నది. ప్రయాణికులు గంటల తరబడి బస్సులకొరకు స్టేజీలవద్ద పడియుండి, వచ్చిన కొద్దిపాలు కావడము వలన చాల యిబ్బందికి గురి అగునట్టి పైన స్టేజీలవద్ద బస్సులను ఆపకుండ దూర దూర గ్రామాల నుండి భువనగిరికి, యాదగిరిదేవస్థానమునకు మరియు పశువుల ఘాటలకు పోయే వేలాది వ్యాపారులు ప్రతినిత్యము వచ్చే ప్రయాణికులు ముఖ్యముగా విద్యార్థులు, వృద్ధులు, స్త్రీలు బస్సులు సమయమునకు రాక, వచ్చినబస్సులను స్టేజీలవద్ద ఆపకుండా పోవుటవలన వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు; భువనగిరి, యాదగిరి దేవస్థానమునుండి హైదరాబాదుకు పోవు ప్రజలు బస్సులలో సీట్లు దొరుకక కష్టనష్టాయాతనలు పడుతున్నారు. ప్రయాణికుల అవస్థలు బహు దుర్భరముగా వర్ణింపిస్తున్నాయి; ప్రభుత్వం ప్రజల అవస్థలపై దృష్టిని మళ్ళించి, ట్రాన్సుపోర్టురవాణాశాఖఅధికారులను హెచ్చరించుచు రూట్లపైనవున్న స్టేజీల వద్ద బస్సులను ఆపుటకు యేర్పాటు చేసి ప్రయాణికులకు యెలాటి ఇబ్బందులు కలుగకుండా చూపుమావగలరని విశ్వసించుచున్నారు.

మీట్లు:
భువనగిరి | డి. పాపయ్య

.....—....

బస్సుల అసౌకర్యం

ఆర్యా!

వారుకట్‌పల్లి ఆర్. టి. సి. బస్సుడిపోకుగల దాదాపు 50 బస్సులు అచ్చటి నుండి భువనగిరి, రామన్నపేట యాదగిరి గుట్ట, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, నాగార్జునసాగర్‌కు తిరుగుతున్నాయి. తక్కిన బస్సులు మరమ్మతుల నిమిత్తం షెడ్డులో ఉండిపోతున్నందున తిరిగే బస్సుల సంఖ్య తక్కువ అయినందున ఈ ప్రాంతాల బస్సు ప్రయాణికులు ఎనలేని యిబ్బందులు పడుతున్నారు. చివరకు వచ్చుచున్న కొద్దిబస్సులుకూడ సరైన కండిషన్‌లో లేక మార్గము మధ్యలో ఆగిపోతున్నాయి. డిపోలో బస్సులను మరమ్మతుచేసి రోడ్డుమీదకు పంపడానికి విపరీతమయిన జాప్యము జరుగుతున్నది. సమర్థులైన మెకానిక్స్, కావలసిన స్పేర్ పార్టులు సప్లయి లేకపోవడంవలన మరమ్మతులు సరిగా, త్వరగా జరగడంలేదనితెలియుచున్నది. ప్రయాణికులు గంటల తరబడి బస్సులకొరకు స్టేజీలవద్ద పడియుండి, వచ్చిన కాలి పాలు కావడము వలన చాల యిబ్బందికి గురి అగునట్టి పైన స్టేజీలవద్ద బస్సులను ఆపకుండ దూర దూర గ్రామాల నుండి భువనగిరికి, యాదగిరిదేవస్థానమునకు మరియు పశువుల ఘాటలకు పోయే వేలాది వ్యాపారులు ప్రతినిత్యము వచ్చే ప్రయాణికులు ముఖ్యముగా విద్యార్థులు, వృద్ధులు, స్త్రీలు బస్సులు సమయమునకు రాక, వచ్చినబస్సులను స్టేజీలవద్ద ఆపకుండా పోవుటవలన వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు; భువనగిరి, యాదగిరి దేవస్థానమునుండి హైదరాబాదుకు పోవు ప్రజలు బస్సులలో సీట్లు దొరుకక కష్టనష్టాయాతనలు పడుతున్నారు. ప్రయాణికుల అవస్థలు బహు దుర్భరముగా వర్ణింపిస్తున్నాయి; ప్రభుత్వం ప్రజల అవస్థలపై దృష్టిని మళ్ళించి, ట్రాన్సుపోర్టురవాణాశాఖఅధికారులను హెచ్చరించుచు రూట్లపైనవున్న స్టేజీల వద్ద బస్సులను ఆపుటకు యేర్పాటు చేసి ప్రయా

రాజస్థాన్ మంత్రి మండలిపై అవిశ్వాస తీర్మానం

జైపూర్, అక్టో 28

రాజస్థాన్ మంత్రి మండలిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మీద ఈనెల 28,29,31 వ తేదీలలో రాజస్థాన్ శాసనసభలో చర్చజరుగుతుంది. కమ్యూనిస్టు గ్రూపుసైట్ బ్లాక్ మినహా అన్ని ప్రతిపక్షాలుకలసి ఈతీర్మానాన్ని ప్రతిపాదించాయి.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఎ.

ఫోన్ నెంబరు 42262

28-10-1964

సన్న బియ్యం	
దొడ్డుబియ్యం	
బియ్యం అక్కు	
నెంబర్ బియ్యం	
గొట్టెబియ్యం	
తెల్లజొన్నలు	80-00 90-00
పచ్చ జొన్నలు	45-00 48-00
పసుపు	162-00 176-00
కందులు పెద్దవి	95-00 100-00
కందులు చిన్నవి	92-00 96-00
చట్టి జొన్న	81-0085-00
పెసలు	75-00 77-50
యెర్రజొన్నలు	50-00 52-00
మినుములు	53-00 68-50
శనిగలు	95-00 105-00
ఉలవలు	72-00 75-00
నెల్లము	55-00 65-00
మిర్చి	182-00 2 0-00
చింతపండు	60-00 96-00
ఉల్లిగడ్డ	38-00 50-00
జన్నిగోధుమలు	140-00 150-00
యెర్రగోధుమలు	105-00 110-00
కుసుమలు	78-00 80-00
నువ్వులు	145-00 175-00
యిలాతిశాయ	70-00 90-00
" పెద్ద	180-00 182-00
అముదాలు	78- 0 88-00
పత్తి గింజలు	40-00 46-00
మానె	22-00 25-80
కందిపప్పు	180-00
చిన్న కందిపప్పు	125-00
మినపపప్పు	81-50 84-00
పెసరపప్పు	100-00
శనిగపప్పు	115-00 122-00
పిరిశనగపప్పు	120-00
దనియాలు	805-00 819-00
వల్లిశాయ	66-00 72-00
యెల్లిగడ్డ	70-00 90-00
తెల్పర్లు యెర్రవి	70-00 78-81

హైదరాబాద్-ఎ

ఆదివారం అక్టోబరు 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 అమరవాణి (విజయవాడనుండి రిలే), 7-45 వివిధరాగ్, 8-00 ఆం-వా, 8-15 బృందగానము, 8-30 మరాఠీ శ్రోతలకు, 9-00 వాతావరణసూచన, బచ్చోంకేలియే, 9-30 కన్నడ శ్రోతలకు. 10-00 సందలాల్ ఘోష్ సరోద్ 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రగీత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, 3-00 ధ్వని (విజయవాడనుండి రిలే, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైద్రాబాద్ వివరి, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వివరి, 7-30 నగరవాణి, 7-45 హైదరాబాద్ వివరి, 8-00 ఆంగ్లములో చర్చ వేదిక, 8-15 చిత్రసీమ, 8-45 ప్రసంగము (ఉర్దూ), 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 గంగూబాయ్ హంగల్ రసూలన్ బాయ్, 9-45 నవరస్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వరె, 8-30 ఈదర నాగరాజు వి. కుప్పుస్వామి: వయొలిన్, పి. సుబ్బారావు: మృదంగము, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

[హైదరాబాద్ మాత్రమే]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె, 2-10 టి. ఆర్. మహాలింగం: వేణువు, 2-20 హైదరాబాద్ ఎ వరె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి, 8-00 హైదరాబాదు ఎ వరె, 8-45 గాన మాధురి ఎమ్. ఎల్. వసంత కుమారి, 8-55 హైదరాబాదు ఎ వరె, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 సంగీతామృతం, 10-30 హైదరాబాదు ఎ వరె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి (రిలే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత దయం పరి సార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 సుబ్బరాయ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 ప్రాంతీయ, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 1-00 రంగవల్లి [హైదరాబాద్ నుండి రిలే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 ధ్వని, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాదు నుండి రిలే), 6-20 గ్రామస్థులకార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతము, 7-45 వెలిది సుబ్బారావు: వేణువు, 8-00 చర్చావేదిక ఆంగ్లంలో, 8-15 వెలిది సుబ్బారావు: వేణువు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విశ్రామ సంగీతం, 9-30 రాగరసం, 9-45 లలితసంగీతం, 10-00 అన్నవరపు రామస్వామి వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి [రిలే]

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

చైనాచర్యపట్ల యావత్ ప్రపంచంతోపాటు భారత్ ఆందోళన: ఇందిరాగాంధీ వెల్లడి

ప్యారిస్, అక్టోబరు 28

చైనా అణుబాంబు ప్రేల్చినదన్న వార్తపై మిగతా ప్రపంచంతోపాటు ఇండియా తీవ్రంగా ఆందోళన చెందిన దని భారత సమాచార ప్రసార శాస్త్రం గు శాఖామంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఇక్కడ అన్నారు.

ఫ్రెంచి టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ. అణ్వాయుధీకరణపట్ల ఇండియా వ్యతిరేకానికి సంబంధించిన భారత సాధారణ విధానాన్ని ఆమె గుర్తు చేశారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధించాలన్న ప్రతిపాదనను పెక్కు సంవత్సరాల తర్వాత ఐక్యరాజ్య సమితిలో మొదటగా ప్రతిపాదించినది ఇండియా అని శ్రీమతి గాంధీ చెప్పారు.

"ఈడంబిక పై సంతకాలు జరిగిన సందర్భంలో నేను మాస్కోలో ఉండడము సంభవించినది. అట్టి ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించినట్టి చైనా ఇప్పుడు తమ వద్ద ఒకవంక అణుబాంబు కలిగి ఉంటూనే, అణ్వస్త్రాల నిరాయుధీకరణకు సమావేశం జరగాలని చైనా అనడం ఆశ్చర్యకరమైన విషయమని, శ్రీమతి ఇందిర అన్నారు

నిపుణుల అంచనాల ప్రకారం 18 నెలలకన్న తక్కువకాలంలోనే ఇండియా అణుబాంబులు ఉత్పత్తిచేసే స్థితిలో ఉందని ఆమె అన్నారు. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలన్న మా విధానంనుండి మేము వైదొలగరాదన్నది నా వ్యక్తిగత అభిప్రాయం.

యావత్ మానవజాతి సంక్షేమం సంక్లిష్టదశలో ఉంది; అని ఆమె అన్నారు.

ఇండియా-రష్యాలమధ్య సత్సంబంధాలు ఉన్నాయనీ, అవి అలాగేకొనసాగుతాయని తాము ఆశిస్తున్నామని ఆమెఅన్నారు.

విదేశీమారకద్రవ్యం క్రమబద్ధపు చట్టం

సెప్టెంబరులోజరిగిన ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, అక్టో 28

1964 సెప్టెంబరుమాసంలో విదేశీ మారకద్రవ్య క్రమబద్ధపుచట్టం ఉల్లంఘనలకు సంబంధించిన 60 కేసుల విషయమై ఆ చట్టం అమలుపరిచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోగల విభాగం డైరెక్టరు విచారణజరిపి తీర్పుచెప్పడం జరిగింది. ఈ అన్ని సందర్భాలలోనూ కలిపి మొత్తము రూ 1,02 795 లు జుల్మానా విధించారు. సుమారు రూ 12 474 లకు సమానమైన విదేశీమారక ద్రవ్యాన్నీ, రూ 1000 లు భారతదేశపు కరెన్సీనోట్లనూ స్వాధీనంచేసుకొని కేంద్రప్రభుత్వము ఖాతాలో జమకట్టడం జరిగింది.

సినీనటుడు ధర్మేంద్రచే మనోరంజన్ కార్యక్రమం సమర్పణ

న్యూఢిల్లీ, అక్టో 28

ఈనెల 25వ తేదీ ఆదివారము మధ్యాహ్నం 2గంటల నుంచి 8గంటల వరకు ప్రసారమయ్యే వివిధభారతి కాలూకు మనోరంజన్ కార్యక్రమాన్ని సినీనటుడు ధర్మేంద్ర సమర్పిస్తారు. ఈ కార్యక్రమం వివిధభారతి కార్యక్రమాలు ప్రసారమయ్యే అన్ని కేంద్రాల నుంచీ వినవచ్చును.

చైనా ప్రతిపాదనను బ్రిటన్ తిరస్కరించే సూచన

లండన్, అక్టో 28

అణ్వాయుధాలను నిర్మూలించడానికిగాను "శిఖరాగ్ర" సమావేశం జరగాలని చైనా కూడించిన ప్రతిపాదనను బ్రిటన్ తిరస్కరించనున్నట్టు అర్థం చబడుతున్నదని బ్రిటన్ అధికారులు ఇక్కడ తెలియజేశారు.

ఈ ప్రతిపాదనను తెలియజేస్తూ చైనా పంపిన పత్రం మొన్న బ్రిటన్‌కు అందినది. దానిపై అధికార వర్గాలవారు పైవిధంగా వ్యాఖ్యానించారు. విదేశాంగ కార్యాలయంవారు ప్రస్తుతం ఆ ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు.

విజయవాడలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ, అక్టోబరు 28

స్థానిక శ్రీ దుర్గా ఫార్మసీ ఆవరణలో శ్రీశ్రీ చిదానంద సరస్వతీ స్వాములవారి పర్యవేక్షణమున శ్రీ దుర్గానుల్లేశ్వర భక్తమహాజనసారు దేవీ నవరాత్రి పూజలు కడు దీక్షతో యథావిధిగా త్రికాలములయందు సహస్రనామార్చనతో జరిపివారు. తీర్థప్రసాదములు వేలాదిప్రజలు స్వీకరించినారు.

శ్రీ కూచిభట్ల రామకృష్ణశాస్త్రి, శ్రీ కాలి రామచంద్రరావు, పాణ్యం నాగభూషణశర్మ, శ్రీమాన్ వల్లూరి చక్రవర్తుల కృష్ణమాచార్యులు, శ్రీ బాలకృష్ణదాసు, గిడుతూరి శ్రీనివాసులు హరికథలు చెప్పారు.

సంగీతవీణా విశారద శ్రీమతి పి. సుందరమ్మ రాఘవయ్య (సంగీత కళా ప్రవీణులైన ఆంధ్రమాత).

వయొలిన్‌పోలో శ్రీ కూచూరు రామారావు, మృదంగంపోలో ప్రఖ్యాత ప్రవీణ శ్రీ కాష్యశార్లు ప్రక్క వాద్యాలు అఘడివము శ్రీ కూరి రామారావు అండ్ పార్టీ సంగీతాన్ని వినిపించారు.

చైనా-రష్యాలనుబి కేమారు ధ్వంసం చేయగల అణ్వాయుధ బలం

యునైటెడ్ స్టేట్సుకు కలదని మక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, అక్టో 28

చైనా రిపబ్లిక్ సోవియట్ యూనియన్ కు ఒకే మారు ధ్వంసంచేసి తిరిగిరాగల శక్తివంతమయిన విమాన బలం అణ్వాయుధ సంపత్తి యునైటెడ్ స్టేట్సు కు ఉన్నదని యు. ఎస్. రక్షణశాఖ కార్యదర్శి రాబర్టు మక్‌నమారా తెలిపారు. సోవియట్ నాయకత్వంలో వచ్చిన మార్పులు గతవారము కమ్యూనిస్టు చైనా అణ్వాయుధాన్ని ప్రేల్చడం పయి యునైటెడ్ స్టేట్సు రక్షణశక్తిని గూర్చి పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మక్‌నమారా పయివిధంగా తెలిపారు.

చైనా అణుబాంబును ప్రేల్చడము వల్ల అమెరికా తన రక్షణ విధానాలపునరాలోచించు కొనవలసిన అగత్యం అప్పుడే ఏర్పడలేదని చైనా అణ్వాయుధ శక్తిని పెంపొందించుకొనడానికి చాలా సంవత్సరాలు పడుతుందని పెంటగాన్‌కు అప్పుడే యునైటెడ్ స్టేట్సు మీద దాని మిత్రరాజ్యాలమీద దాడి చేసే శక్తి కలుగలేదని మక్‌నమారా వివరించారు.

చైనా అణ్వాయుధ ప్రయోగాల ప్రారంభించడంవల్ల ప్రపంచానికి అణ్వాయుధాల ప్రమాదం పెరుగుతున్న దనడంలో సందేహం లేదు. ఇటిలైన ఈసమస్యను పరిష్కరించాల్సిన అవసరం రోజురోజుకూ పెరుగుతున్నది అని యు. ఎస్. రక్షణశాఖ కార్యదర్శి అన్నారు.

కృశ్చేవ్ పదవీ భ్రష్టతవల్ల కలిగే పరిణామాల అప్పుడే ముగింపు చేయదానికి వీలులేదని యునైటెడ్ స్టేట్సు రక్షణ బలం తగినంతగా ఉన్నదని మక్‌నమారా అన్నారు.

ఖుల్నాలో అమానుష చర్యలకు నిరసన తెలిపేందుకు సభ

సికింద్రాబాదులో ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 28

పాకిస్తాన్‌కు చెందిన ఖుల్నాలో 4 వందల ముంది కార్మికులు మూక ఉమ్మడి వధకు నిరసన తెలిపేందుకు ఈనెల 25వ తేదీన సికింద్రాబాదు చిత్రాలాకేస్‌వద్ద ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడుతున్నది. నగరంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, శ్రీయుతులు యస్. కె. గిరి, సాంబమూర్తి తదితరులు ఈసభలో ప్రసంగించనున్నారు.

చిట్యాల గ్రామంలో పంచదార కొరత

(గోలకొండ పత్రిక విలేకరి)

చిట్యాల, అక్టోబరు 28

చిట్యాల గ్రామములో పంచదార లభించనందున వినియోగదారులు చాలా అవస్థ చెందుచున్నారు. వ్యాపారాయిక ప్రాధాన్యముగల ఈగ్రామం వ్యాపార రంగములో దినదినాభివృద్ధి గాంచటం వలన ఇతర గ్రామాల నుంచి తరలి వచ్చి ఈ గ్రామములో శాశ్వత నివాసము ఏర్పరుచుకున్నా ప్రజలతో అధిక జనాభాగల పట్టణముగా అభివృద్ధి చెందినది. అయితే ఈ గ్రామానికి ప్రభుత్వంనుంచి నెలకు 1 1/2క్వింటల్ పంచదార కేటాయింపబడటమువలన ప్రజలకు తగినంత పంచదార లభ్యము కావటములేదు. ప్రతి నెలా ఈ గ్రామానికి 6 క్వింటల్స్ పంచదార లభించ చేసినచో గ్రామ ప్రజలకు పంచదార కొరత సమస్య అంతగా యుండదు.



21 సంవత్సరాలనాటి మాట

యుద్ధకాలంలో టైర్లు దొరకకపోవడంతో తన లారీ సర్వీసు మూలబడినందుకు కొన్ని వారాలుగా దిగులుపడుతూన్న తండ్రిని ఆందోళనతో గమనిస్తున్నాడీ కుర్రవాడు. ఆపైన, ఒకరోజు సాయంకాలం తండ్రి టైర్లు తీసుకొని సంతోషంగా ఇంటికి రావటం చూశాడు. ఒక్కొక్క లారీకే మళ్ళీ ప్రాణం వస్తూన్నట్టున్న ఆ సంఘటన అతని జీవితంలో అత్యానందకరమైనది. ఈనాడు అతడొక పెద్ద లారీ సర్వీసుకి మేనేజరు; మా వాడుక దారులలో అత్యుత్సాహవంతులలో అతడొకడు. కారణం, 21 ఏళ్ళ క్రిందట అతని తండ్రి తీసుకువచ్చిన ఆ టైర్లు మా కొత్త ఫాక్టరీలో మొట్ట మొదటిసారిగా రీట్రెడ్ చేసిన టైర్లలోనివి.

1943, ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుతూన్న రోజులు. టైర్లు దొరకక ఎన్నో లారీ, బస్ సర్వీసులు పూర్తిగా నిలిచివేయవలసిన ప్రమాదస్థితిలో ఉన్నాయి. మా మిత్రుడొకాయన అన్నాడు, "మీరు రీట్రెడింగ్ సర్వీసు ప్రారంభించకూడదూ? అత్యవసరమైన సర్వీసులు నిలిచిపోకుండా తోడ్పడిన వారవుతారు." "అద్భుతమైన సూచన!" అనుకున్నాము. అనాడే ఇండియాలో శాస్త్రీయ పద్ధతులపై రీట్రెడింగ్‌కి ప్రారంభం.

1945 లో యుద్ధం ముగిసింది. కాని, టైర్ల కొరతమాత్రం ఆపైన చాలాకాలంవరకు ఉన్నది. రోడ్డు రవాణా సర్వీసులవారు, కార్ల యజమానులు, శాస్త్రీయ పద్ధతులపై టైర్ల రీట్రెడింగ్ ఎంత లాభదాయకమైనదీ క్రమంగా గ్రహించారు. ఆపైన కొన్ని సంవత్సరాలలో మేము ఐదు లక్షల టైర్లకుపైగా రీట్రెడింగ్ చేశాము. మా రీట్రెడ్ టైర్లకు గిరాకీ హెచ్చినకొద్దీ మా వాడుకదార్ల సౌకర్యంకోసం దక్షిణదేశంలో వివిధ ప్రాంతాలలో మా శాఖలు ఏర్పాటుచేశాం.

ఈనాడు టైర్ల కొరతలేదు. అయినా మా రీట్రెడ్ టైర్లకు ఎప్పటిలాగే మంచి గిరాకీ ఉంది. కారు వాడకపు ఖర్చులు తగ్గించుకోటానికి శాస్త్రీయ పద్ధతులపై రీట్రెడింగ్ మంచి ఉపాయం అయింది. మా వాడుకదారుల అభిమానంవల్ల సుందరం ఇండస్ట్రీస్ నేడు భారతదేశంలోని రీట్రెడింగ్ సంస్థ లన్నింటిలోకి విస్తృతమైనది అయినందుకు మేము గర్విస్తున్నాము.

సం.రం.	రీట్రెడ్ టైర్ల సంఖ్య
1955	21,539
1957	33,402
1959	38,730
1961	58,738
1963	66,273

TVS

సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

పుదుక్కోటై - మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - భువనేశ్వరి - సికింద్రాబాదు.

(టి.వి.ఎస్. సంస్థలకుచెందిన సభ్యులు)

మీకు తక్కువ ఖర్చులతో సమర్థమైన రవాణా సౌకర్యాలు కలిగించటానికి రవాణాసర్వీసుల వారికి తోడ్పడటంద్వారా టి.వి.ఎస్. మీకు సేవచేస్తూన్నది

కొత్తగూడెం పంచాయత్‌సమితి

కొత్తగూడెం, అక్టో 23

కొత్తగూడెం పంచాయత్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ చేపూరి కాళయ్య పంచాయత్‌సమితి అధ్యక్షునిగా ఎన్నికయినారు. ఈ స్థానంలో ఉన్న కె. కొండలరావు ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్‌మన్‌గా ఎన్నికయినారు.

ప్రకటన

శ్రీ పన్నాల యాదవరెడ్డి వః వెంకటరెడ్డి జేరూన్ అలియాబాద్ కురుమలన్నీ హైదరాబాద్ లోగలఇంటి నెం. 19-8-762 గల దానిని శ్రీ ముదుగుర్ నాగయ్య వః చంద్రయ్య గారు కొనుచున్నారు. కావున ఆఇంటి యందెవరికైనా ఆక్షేపణ వున్న యెడల ఈ ప్రకటన తేది మొదలు వారం రోజులలోపుగా తెలియజేయ వలయును. ఆ తరువాత దానిని రిజిష్టరీ చేయించుకోబడును.

ఇట్లు,
యాదవరెడ్డి
అలియాబాద్, హైదరాబాద్

4వ సంయుక్త వారం!

ప్రతిఆటకు థియేటర్లు కిక్కిరిసిపోవుచున్నవి.

కామాన్ ఫిలిమ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు:

ఆంధీ ఔర్ తూఫాన్

కాః-దారాసింగ్, ముమ్‌తాజ్, కామాన్, జీవన్, రత్నమాల, అమర్, భగ్‌వాన్, హనీఇరాని.

ప్యాలెస్ (హైదరాబాద్) మినర్వా (సికింద్రాబాద్)

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు మోహన్-వరంగల్ విజయటాకీస్-హన్మకొండ

సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల

నేడు, రేపు 4 ఆటలు:
ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30
మరియు శ్రీనివాస్-వరంగల్

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు

శాసనమండలి నుండి సభ్యుల ఎన్నిక

హైదరాబాద్, అక్టోబరు 23

1959 సంవత్సరపు ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టం క్రింద ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు పునర్వ్యవస్థీకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు ఉప ఎన్నికద్వారా రెండుసీట్లకు తమసభ్యులను ఎన్నుకోవలసిఉంది. ఇందుకొరకై కొత్తగా ఎన్నిక ఎన్నిక నిర్వహించబడుతున్నది. దీని కార్యక్రమం.

1. నామినేషన్‌లనుపూర్తిచేసే తేది, కాలము 6-11-1964, మధ్యాహ్నం 3 గంటలకు, 2. నామినేషన్ పత్రాలను పరిశీలించేతేది కాలము 6-11-64 మధ్యాహ్నం 4 గం, 3. సక్రమముగా ఉన్న నామినేషన్ పత్రాల జాబితా ప్రకటించే తేది 6-11-64, 4. నామినేషన్‌లను ఉపసంహరించుకొనే ఆఖరి గడువు 11-11-1964 సాయంకాలం 5 గం, 5. అవసరమైతే పోలింగ్ పత్రాలను పంపేతేది 21-11-64, 6. పోలింగ్ పత్రాలు చేరవలసిన తేది- కాలము 1-12-64 సాయంకాలము 5 గం. 7. ఓట్లనుపరిశీలించిలెక్కించే తేదికాలం 2-12-64 మధ్యాహ్నం 12 గం.

నమోదయిన పట్టభద్రులచే సభ్యుల ఎన్నిక

1959 సంవత్సరం ఉస్మానియా విద్యాలయ చట్టం క్రింద ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటును పునర్వ్యవస్థీకరణ సందర్భంలో సెనేటులోని 5 సీట్లకు నమోదుఅయిన ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రులు వారిలో నుండే 5 గురు సభ్యులను ఎన్నుకోవలసి ఉంది. అందువలన ఈ విషయంలో కొత్తగా జరగాల్సిన ఎన్నికల కార్యక్రమాన్ని దిగువవిధంగానిర్ణయించారు

1. నామినేషన్‌లు పూర్తిచేసే ఇవ్వవలసిన తేది, సమయం 1964 నవంబరు 5 వ తేది, సా. 3 గం. 2. నామినేషనుల పరిశీలన తేది, సమయం 1964 నవంబరు 5 వ తేది సా 4 గం, 3 సక్రమముగా ఉన్న నామినేషన్ పత్రాల ప్రచురించేతేది 5-11-1964, 4. నామినేషన్‌ల ఉపసంహరణ ఆఖరు తేది 1964 నవంబరు 10 వ తేది సా 5 గం, 5. ఉన్నచో బ్యాలెట్ పత్రాల స్వీకరించే తేది, సమయం 1964 నవంబరు 18 వ తేది సా 5 గం. 7. ఓటింగ్ పత్రాల పరిశీలన లెక్కింపు తేది సమయము 1964 డిసెంబరు 1 వ తేది మ 12 గంటలు.

విధానసభ సభ్యులనుంచి ఎన్నికలు

1959 సంవత్సరపు ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టం క్రింద ఉస్మానియా విశ్వ విద్యాలయ సెనేటు పునర్వ్యవస్థీకరణ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ విధానసభ సభ్యులు ఎన్నికల ద్వారాతమలోనుండి 8గురిని సెనేటుకు ఎన్నుకోవలసి ఉంది. అందుచేత కొత్తగా ఎన్నికలు నిర్వహింపబడుతున్నాయి. దీని కార్యక్రమం:

1. నామినేషన్‌ల పూర్తిచేసే తేది కాలము 2-11-64 మధ్యాహ్నము 3 గం. 2. నామినేషన్‌లు పరిశీలించే తేది, కాలం 2-11-64 మధ్యాహ్నం 4 గంటలు, 3. సక్రమమయిన నామినేషన్‌ల జాబితాను ప్రచురించే తేది 2-11-64, 4. నామినేషన్‌లను ఉపసంహరించుకొనేఆఖరిగడువు 7-11-64 సాయంకాలము 5 గం, 5. అవసరమైతే పోలింగ్ పత్రాలనుపంపేతేది 17-11-64 6. పోలింగు పత్రాలు చేరవలసిన తేది కాలము 27-11-64 సాయంకాలము 5 గంటలు, ఓట్లనుపరిశీలించి లెక్కించే తేది కాలము 28-11-64 మధ్యాహ్నము 12 గంటలు.

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ

హైదరాబాద్, అక్టో 23

25 అక్టోబర్ ఆదివారము పగలు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ పక్షమున దసరా సమ్మేళనము ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇసామియా బజారు హైదరాబాదులో శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతన జరుగును. సభను శ్రీ బూర్గులరామకృష్ణరావు ప్రారంభిస్తారు. శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజు, శ్రీ బి. వెంకటస్వామి శ్రీ యం. మాణిక్ రావు, శ్రీ యస్. లక్ష్మీనారాయణ ప్రసంగిస్తారు

వరంగల్ పట్టణంలో జాతీయ సమైక్యతా దినోత్సవం

వరంగల్లు, అక్టో 23

మల్టీపర్పస్ హైస్కూలు అవరణలో 10వేలకు పయిగా హాజరయిన ప్రజలనుద్దేశించి హేత ప్రచార శాఖాధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు మన దేశ సమగ్రతను కాపాడటానికి, ఆర్థికాభివృద్ధి సాధించి ప్రణాళికలకు విజయాన్ని కేటాయించటానికి, ప్రజలు కుల, మత, వర్గ, రాజకీయ దివతలకు, కక్షలకు స్వస్తిచెప్పి, ఆహార ధాన్యోత్పత్తి పెంచి పరిశ్రమల అభివృద్ధికి, ఆహారాశాలు సమైక్యంగా కృషిచేయాలన్నారు.

శ్రీ వి. ధర్మారెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మన్, సభకు అధ్యక్షత వహించారు. సంఘటిత శక్తిని, దౌర్జన్యపూరిత దురాక్రమణదారులు, ఎదురించలేరని ఆయన వక్కాణించారు.

అంతకుముందు "మన ప్రణాళికలు అనే ఎగ్జిబిషను, హేత ప్రచారశాఖ నిర్వహించగా, వేలాది జనులు ప్రణాళికల ప్రగతిని, విజయములను చిత్రపటముల ద్వారా చూచారు.

తదుపరి, శ్రీ పావమియాదళం వారు పంచవర్ష ప్రణాళికలు, బుర్రకథ వినిపించారు.

చైనా దురాక్రమణ-అత్యవసర పరిస్థితులవయి ఫిల్ము ప్రదర్శన, ప్రచారశాఖ నిర్వహించింది. శ్రీయుతులు శంకరయ్య అండ్ పార్టీవారు కాండు వాద్యంతో జాతీయ గీతాలను వినిపించారు. శ్రీ టి. వి. సుబ్బారావు, వందన సమర్పణ చేశారు.

దేవరకొండలో 62 గంటల సైక్లింగ్

దేవరకొండ, అక్టోబరు 23

దేవరకొండలో కర్నూలు వాస్తవ్యుడు శ్రీ జాలూరు కనకయ్య నిర్విరామంగా 62 గంటలు సైకిల్ ప్రదర్శన ఇస్తున్నాడు. 22 అక్టోబరు 10 గంటలకు కో ఆపరేటివ్ సొసైటీఅధ్యక్షుడు శ్రీ యం. కొండల్ రావు ప్రారంభోత్సవము చేశారు.

మహబూబ్‌నగర్ జిలా యన్. జి. ఓ. ల సంఘం

మహబూబ్‌నగర్, అక్టో 23

మహబూబ్‌నగర్ జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగులు తమ సంఘసహాయార్థము భరత నాట్యము ఏర్పాటు చేసిన సందర్భంలో సంఘానికి 21,228 రూపాయలు ఆదాయం లభించింది. భరత నాట్య కార్యక్రమ నిర్వహణకు గాను వారు రు. 4,100 మాత్రము వెచ్చించారు.

విజయవాడ శ్రీ కార్మిక సంఘ ధర్మగ్రంథాలయ స్వర్ణోత్సవము

విజయవాడ, అక్టో 23

శ్రీ కార్మిక సంఘ ధర్మ గ్రంథాలయ స్వర్ణోత్సవము అక్టోబరు 24 వ తేదిన కొత్తపేటలోని గ్రంథాలయ భవనములో జరుగును. సభను కేంద్ర ఇంజ. విద్యుత్ శాఖామాత్యులు గౌరవనీయులైన డా॥ కె. యల్. రావు ప్రారంభించెదరు.

ఆసియా-ఆఫ్రికాలకు జర్మనీ నుండి సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

ఆఫ్రికా-ఆసియా దేశాలలో ఫెడరల్ జర్మనీకిగల అర్థిక సంబంధాలలో సాంకేతిక సహాయం ముఖ్యాంగం.

1956వ సంవత్సరం నుంచినేటివరకు జర్మనీ 788 సాంకేతిక పథకాలను అమలు పరిచింది. ఒక్క 1963వ సంవత్సరంలోనే 114పథకాలకు జర్మనీ సహాయపడింది. సాంకేతిక సహాయం ఉభయవర్గాల సమష్టికృషి వల్లనే సాధ్యం. జర్మనీ, సాంకేతికవిషయాలు నిర్మాణవిజ్ఞానం, సాధనోపకరణాలతో తోడ్పడుతుంటే, సహాయం స్వీకరించే దేశాలు, ధనసంపదతో పథకాలను అమలుపరుస్తవి. కనుక, దేశంపారిశ్రామికంగా అభివృద్ధిచెందటానికి సాంకేతిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుంది.

సాంకేతికాభివృద్ధి సాధనకు ప్రయివేటు వ్యక్తుల చొరవ, కృషి అతిముఖ్యమని, ఫెడరల్ జర్మనీ ప్రభుత్వ మేకాక, అభివృద్ధిపథంలోనున్న దేశాల ప్రభుత్వాలుకూడగుర్తించినసహాయం పొందుతున్న దేశాల అవసరాలను గుర్తించి సాంకేతికంగా తోడ్పడుతుండటం ముఖ్యమని అన్నిప్రభుత్వాలూ అంగీకరించినవి. సాంకేతిక సహాయ పథకంలోని ప్రధాన కార్యక్రమాలు సాంకేతిక సంస్థలు, పాలిటెక్నిక్ సంస్థలు, వ్యావసాయిక సంస్థలు, ప్రయోగాత్మకమైన ఫారములు, ప్రకృతి సంపదను వినియోగించే సంస్థలు మొదలైనవి. వ్యవసాయ పరిశ్రమ పరిశోధనలు, అటవీ పరిశోధన, మత్స్యపరిశ్రమ. టౌన్‌ప్లానింగ్ విజ్ఞాన యాత్రలు మున్నగు వాటికి కూడా సాంకేతిక సహాయంఅర్థిస్తుంది.

పెకింగ్ చర్యకు చైనా భక్తునిసమర్థన

నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 23

నగర కమ్యూనిస్టు పార్టీ చైనా భక్తకోటి ముఖ కార్యదర్శి శ్రీ యస్. సాంబమూర్తి చైనా జరిపిన అణు బాంబు ప్రయోగానికి తమ ఆనందాన్ని ప్రకటించారు.

నిన్న ఇక్కడి పత్రికలవారితో ప్రసంగిస్తూ చైనా తనంతటతాను నిలబడి ఇంతటి శాస్త్రీయ పరిశోధనను నిర్వహించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరచినదని శ్రీ సాంబమూర్తి అభిప్రాయపడ్డారు. చైనా యొక్క ఈచర్యకు భారతదేశంలోగాని మరొకచోటగాని ఎవరుభయపడవలసి పనిలేదని వారు ఉద్ఘోషించారు.

అయితే అణ్వాయుధాల సాధనకు మార్గం సాఫీగా ఉన్నదని. ఒకని కన్న ఒకరు ఆధిక్యతకు పాటుపడుతున్నారని ప్రతివారు గుర్తించాలని సాంబమూర్తిగారు సూచన చేశారు.

అణ్వస్త్రాల నిషేధానికి శిఖరాగ్ర సభ జరపాలని చైనాచేసిన సూచనను కూడ వారు సమర్థించారు. చైనాతో సరిహద్దు తగాదాను సామరస్యంగా పరిష్కరించుకొనేందుకు భారత దేశం ప్రయత్నించాలనీ, అందుకు మరొకసారి కృషి చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీలో చైనా భక్తకోటి ముఖాకు చెందిన అగ్రగణ్యులలో ఒకరయిన శ్రీ సాంబమూర్తిగారు అన్నారు. రష్యా నాయకత్వములో మార్పులను గురించి ప్రస్తావించి, అది సకాలంలో జరిగిన పశ్చాత్తుకమయిన, సమంజసమైన ఖచ్చితమైన నిర్ణయమని శ్రీ సాంబమూర్తి అభివర్ణించారు.

తూర్పు పాకిస్తాన్‌లో బిడ్డికూలి 3గురి మృతి

ఢాక్కా, అక్టోబరు 23

ఢాక్కాకి 70 మైళ్ళ దూరంలోగల గఫాల్‌గంజ్ వద్ద నిర్మాణ పూర్తి శానటువంటి బిడ్డి కూలిపోయి ముగ్గురుచనిపోయారు 22 మందిగాయపడినారు.

పాక్ అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న మిస్ ఫాతిమాజిన్నాకుస్వాగత మివ్వడానికై భారీమంది ఈబిడ్డి పైకెక్కి వరకు అది కూలిపోయింది.

మున్‌గోడ్ సమితిలో

వ్యవసాయోత్పత్తికిగాను రూ. 50 వేల వసూలు

[గోలకొండపత్రిక విలేఖరి]

నల్లగొండ, అక్టో 23

మున్‌గోడ్ పంచాయతి సమితిలో వ్యవసాయోత్పత్తికిగాను ఒక పథకం స్థాయి సంఘం 50 వేల రూపాయల వసూలు చేసినట్లుగా తెలియుచున్నది. నూతన వ్యవసాయ బావులకి పాత బావుల మరమ్మత్తుకు ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లకుగాను ఋణాలు ఇవ్వబడి వి. నవంబరు నెలాంతంవరకు అదనముగా ఎలక్ట్రికల్ మోటార్ల వసూలుకి అవకాశ ఉన్నట్లుగా తెలియుచున్నది. ఇదే సమితి యొక్క సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదిన చిట్యాలగ్రామంలో జరిగే అవకాశం ఉన్నట్లుగా తెలియుచున్నది. సమితి ఏర్పడిన అనంతరం జరిగే ప్రథమ సర్వసభ్య సమావేశంలో 5 విధవిషయాలపై చర్చ జరుగుతుంది.

నల్లగొండజిలా కమ్యూనిస్టుపార్టి మహాసభ

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు పార్టి అయిదవ మహాసభ నల్లగొండజిల్లాలో జరుపుటకు సన్నాహాలు జరుగుచున్నవి. మితవాద పక్షం యాజమాన్యంలో జరుగుచున్న ఈ మహాసభలో అతివాద పక్షం కమ్యూనిస్టుల ధోరణి చర్చించే అవకాశం లేకపోలేదని భావింపబడుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ కె. వి. కృతజ్ఞత

హైదరాబాద్, అక్టో 23

1976, బడుజాతం 4 కోట్ల రూపాయల ఋణం నిన్న మధ్యాహ్నము వరకు జమా ఐనందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. వి. నర్సింగరావు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

ఇందుకుగాను కృషి చేసిన అధికారులను బ్యాంకులు ఇతర సంస్థలను ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తమ కృతజ్ఞతలు తెలిపారు.

కరువుబత్తెం హెచ్చింపు పట్ల వైద్య ఉద్యోగుల సంఘం అభినందనలు

హైదరాబాద్, అక్టో 23

ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖ కార్యవర్గ సమావేశం ఈనెల 20 వ తేదిన శ్రీ రాజ్‌బహదుర్ గౌడ్ అధ్యక్షతన జరిగినది. 5 రూపాయలు కరువుబత్తెం పెంచుతూ ప్రభుత్వం చేసిన ప్రకటన కాము ఎంతోకాలం నుండి జరుపుతున్న ఉద్యమం కొంత వరకు జయప్రదమైనట్టు చెప్పేందుకు నిదర్శనమని ఈ సమావేశంభావించినది. కానీ ధరలతో పోల్చిచూస్తే ఈ హెచ్చింపు ఎందుకూ ఉపయోగపడదని భావిస్తూ ఉద్యోగులకు 1962లో ఉన్న ధరలకు ఆహార ధాన్యాలు ప్రభుత్వం సప్లయి చేయాలని ఈ సంఘం తీర్మానించింది

వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించవలయునని ప్రభుత్వం గైకొన్న నిర్ణయానికి అభినందిస్తూ ఈ సంఘం తో వైద్యఉద్యోగుల యూనియన్ ప్రతినిధులకు స్థానం కల్పించాలనీ వారిని సాంకేతిక సిబ్బందిగా పరిగణించి, జీవన వ్యయ సూచికతో సమానం ఉండేట్టు కరువుబత్తెం పెంచడం న్యాయమని ఈ సమావేశం తీర్మానించినది.

తమ సంఘ సమావేశం నవంబరు మాసములో జరుపవలయునని నిర్ణయించి అందుకుగాను నిధులు సేకరించి సన్నాహాలు పూర్తిచేసేందుకు టి.బి. ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీ యమ్. ఏ. ఖదీర్ నాయకత్వంలో 25 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిశీలన

హైదరాబాద్, అక్టో 23

నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సాంబమూర్తి హాయికార్యవర్గ కార్మికసంఘాల ప్రతినిధి వర్గమొకటి ఇటీవల ప్రభుత్వము ఏర్పాటు చేసిన "లేబర్ కాంట్రాక్టు కమిటీ"ని కలుసుకొని కార్మికుల ఇబ్బందుల గురించి తెలియజేశారు.

కాంట్రాక్టు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్, కూలీనిర్ణయం మొదలగు అనేక సమస్యను ఈ కమిటి పరిశీలించనున్నది.

మంత్రుల పర్యటన

యూనియన్ విద్యుచ్ఛక్తి, నీటి వనరుల శాఖా ఉపమంత్రి శ్రీ ఎస్. డి మిశ్రా అక్టోబరు 25 వ తేదిన సాయంత్రం 5 గంటలకు కారులో విజయవాడ నుంచి హైదరాబాదుకు వచ్చి అదేరోజు రాత్రి 8-05 గంటలకు విమానంలో ఢిల్లికి బయలుదేరుతారు. ఆయన నగరంలో లేక్‌వ్యూ అతిథి గృహంలో మకాం చేస్తారు.

ఆర్థిక, పరిశ్రమల శాఖల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి అక్టోబరు 26వ తేదిన జహీరాబాదు వెళ్తారు అదేరోజు రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

సహకారశాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి, అక్టోబరు 27వ తేదిన హైదరాబాదు నుంచి బయలుదేరి శాళపాస్తి వెళ్తారు. ఆ తర్వాత వెలిదండ, ఆమనగల్లులకు వెళ్ళి బహిరంగసభలలో ప్రసంగిస్తారు. మరుసటి రోజు ఉదయం వెళ్ళి రాజధానికి తిరిగి వస్తారు.

రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి అక్టోబరు 26వ తేదిన జమ్మికుంటకు వెళ్తారు. అక్టోబరు 30వ తేదిన రాజధానికి తిరిగి వస్తారు.

గగన విహారులుగా శాస్త్రవేత్తలకు శిక్షణ

అమెరికా నిశ్చయం

వాషింగ్‌టన్, అక్టో 23

వ్యోమగాములుగా శిక్షణ యివ్వడానికి ఇరవైమంది శాస్త్రవేత్తలను అమెరికా ఎన్నిక చేస్తుందని, జాతీయ అంతరిక్ష పరిశోధనాలయం వారు (నాసా) ప్రకటించారు.

ప్రస్తుతం అమెరికాలో శిక్షణపొంది ఉన్న 30 మందికూడా అనుభవజ్ఞులైన జెట్ విమానికులు; అందరూ పురుషులు.

వ్యోమగాములుగా శిక్షణ పొందదలచిన శాస్త్రవేత్తలు డిసెంబరు 8వ తేదీలోగా దరఖాస్తులు పంపాలని నాసా కార్యాలయం వారు గడువు పెట్టారు. శాస్త్రవేత్తలలో ఎన్నికైన వారిలో విమానికులు కాని వారికి అతివేగంగావెళ్ళే జెట్ విమానాలను, హెలికాప్టర్లను నడపడం నేర్పుతారు.

ఈ శాస్త్రవేత్తలలో ఎవరికైనా భూప్రదక్షిణాదులకు పంపడం ఎప్పుడు జరుగుతుందో ఇంతలో చెప్పలేమని ఒక నాసా కార్యాలయ ప్రతినిధి అన్నాడు అపోలో చంద్రవాహనంలో భూప్రదక్షిణలకుగాని, లేదా చంద్రమండలానికి వెళ్ళే అపోలో వాహనంలోగాని, ఆ తరువాతగాని వారు పంపబడడం జరగవచ్చునన్నారాయన.

మక్తల్ తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, అక్టోబరు 23

మహబూబునగర్ జిల్లా మక్తల్ తాలూకా జాకలేరు, పులిమామిడి గ్రామాలలో 7 పరిశ్రమలకు, 28 వ్యవసాయపనులకు 75 గృహ అవసరాలకు, 26వీధిదీపాలకుర. 1,27,250ల ఖర్చు అంచనాతో విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజినీర్ మంజూరుచేశారు.

కార్పొరేషన్ సమావేశం

హైదరాబాద్, అక్టో 23

మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం రేపు సాయంత్రం 3 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో మళ్ళీ ప్రారంభమవుతుంది.

ప్రపంచాధిపత్యం

మొనటిపేజ తరువాయి

లను గాలిలోకి ఎగరవేస్తూ తమసంతోషాన్ని ప్రకటించారు. రంగురంగుల కాగితపుముక్కలు గాలిలో ఎగరవేయబడ్డాయి. "ఇండియాకు జంగారము" అనే స్వర్ణాక్షరాలుగల నీలిరంగులోర్డు ఊరేగింపబడ్డది.

హాకీపోటీలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు బహూకరించే గౌరవము ఆసియా ఆటలపోటీల స్థాపకసభ్యుడు ప్రొఫెసరు జి. సోంధికి దక్కినది. ఈయన అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ సభ్యుడు కూడ. భారతదేశపు త్రివర్ణ పతాకము భారతవిజయాన్ని సూచిస్తూ కుమబావా స్టేడియం మధ్య ఎగురవేయబడ్డది. అక్టోబరు 29వ తేదిన ఢిల్లిని చేరినపుడు విజయాన్ని సాధించిన ఈ హాకీ క్రీడావారులకు పెద్ద పెట్టున జరుగగల ఉత్సవాలు స్వాగతమివ్వగలరు.

ఈ పోటీలలో పాకిస్తాను రజత పతకాన్ని, ఆస్ట్రేలియా కాంస్యపతకాన్ని సాధించినవి.

అభినందన సందేశాలు

ఒలంపిక్స్ హాకీ పోటీలలో స్వర్ణపతకాన్ని సాధించినభారత జట్టునుఅభినందిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశాన్ని ప్రకటించారు. హాకీలో తిరిగి ప్రపంచాధిపత్యాన్ని సాధించడము తనకు సంతోషాన్ని కలిగించినదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రములోని ఖజౌల్ గ్రామము నుండి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి తమయొక్క హృదయ పూర్వకతుభాకాంక్షల నందచేస్తూ సందేశాన్నిపంపారు. ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్ కూడ ఒక అభినందన సందేశాన్ని పంపారు.

ఫుట్‌బాల్ పోటీలో హంగరీ గెలుపు

ఒలంపిక్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో నేడు హంగరీ చెకోస్లవేకియాను 2-1 స్కోరుతో ఓడించి స్వర్ణపతకాన్ని గెలిచింది.

చెకోస్లవేకియాకు రజత పతకము రాగా. కాంస్య పతకాన్ని జర్మనీ సంయుక్త అరబ్ రిపబ్లిక్కును 3-1 స్కోరుతో ఓడించి గెలుచుకుంది.

ప్రకటన

హైదరాబాద్, (అం. ప్ర.)
23-10-64.

వర్గీయుడు నవాబ్ మన్ సాబ్ జంగు బహదూర్‌గారి కుమారులు శ్రీయుతులు, ఊరూజ్ అహమద్ ఖాన్, మేరాజ్ అహమద్ ఖాన్, ఈరాజ్ అహమద్ ఖాన్ తరూజ్ అహమద్ ఖాన్, కుమార్తెలు సోఫియాబేగం రజియాబేగం గార్లనుండి శ్రీమతి రాజేశ్వరీదేవి శ్రీమతి విద్యుల్లతాదేవి గారలు కొని వారి ఉమ్మడి యాజమాన్యములో నున్నట్టి బేగంపేట లోని "వాదీఅమెన్" అనే బంగళాకు వెనుకనున్న 12,166 చదరపు గజముల కాళీ భూమిని, ఎంప్లాయీస్ ప్రావిడెంటుఫండు అర్గనైజేషన్ సెంట్రల్ ట్రస్టు బోర్డువారికి వారి హైదరాబాదు ఆఫీసులో నున్న సిబ్బందికి గృహనిర్మాణమునకై విక్రయించుటకు అంగీకరింపబడినది.

పైన పేర్కొనబడిన భూమి విషయమున ఎవరికైనను ఏవిధమైన హక్కు ఉన్నయెడల అనగా స్వంతముగా కాని, యితరుల తరపున గాని, పూర్తిగా కాని, అందులో వాటాలుగా కాని, భరణముగా కాని, తనఖాబాపత్తుగా కాని తదితర ఆక్షేపణలుగాని యున్నచో యీ నోటీసు ప్రకటితమైన పది రోజులలోగా, హైదరాబాద్, ముఖరంజాహి రోడ్డులో, గాంధీ భవనము మేడపై నున్న రీజనల్ ప్రావిడెంటుఫండు కమీషనరుగారికి స్వయముగానైనను, లిఖితపూర్వకముగానైనను తెలియపరచతలయును. ఆ వ్యవధిలో ఏలాంటి ఆక్షేపణలు రానిచో, విక్రయము స్థిరీకరింపబడును. ఆ వెనుక ఏలాంటి ఆక్షేపణలు అంగీకరింపబడవు

(సం॥ విశ్వనాథ రెడ్డి)
రీజినల్ ప్రావిడెంటుఫండ్ కమీషనర్, హైదరాబాద్.

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

అగ్రపురాణగాథ, అగ్రనటీనటులు, సమగ్రా కర్షణలుగల అగ్రచిత్రీకరణతో అగ్రశ్రేణి చిత్ర బహూకృతి.

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు:

బభ్రువాహన

(అర్జున బభ్రువాహన యుద్ధం) (తెలుగు)

కాః ఎన్. టి. రామారావు, శాంతారావు, రేలంగి, కాలయ్య, చలం, మిక్కిలినేని, సి. ఎస్. ఆర్, ముక్కామల, ఎస్. వరలక్ష్మి, కాజనులోచన, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి.

రచన, దర్శకత్వం: సముద్రాల.

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

రామా-వరంగల్ వెంకటలక్ష్మి-ఖమ్మం

ప్రభాత్-నిజామాబాద్

—ఎస్. ఎస్. పి. పి. రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd., Golkonda Printing Press Hyderabad [A. P.]

అద్భుత సహకారమును అందచేసిన హైదరాబాద్ అండ్ సికింద్రాబాద్ జంటనగరములలోని పురజనులను అభినందించుచున్నాము:

* గొప్ప రేమన్ సర్కస్ *

ఆసియాదేశపు గొప్ప సంచార జంతువులతో కూడిన బ్రహ్మాండమైన ప్రదర్శనము

పెరేడ్ గ్రౌండ్స్ - సికింద్రాబాద్

ప్రతిరోజు క్రొత్త ప్రదర్శనములు- భారతదేశములో మీరు ఎన్నడూ ఎరుగని సరికొత్త అయిటములు చూస్తారు.

ప్రతిరోజు 2 ఆటలు: 6.30; 9.30 గం॥

25.10.64 (ఆదివారము) 3 ఆటలు: 3.30; 6.30; 9.30 గం॥

అడ్వాన్సు బుకింగ్ సర్కస్ గ్రౌండ్స్‌లో ఉ॥ 9-00 గం॥ నుండి 12-00 గం॥ వరకు.

ఫోన్ నెం. 76002.